స్థాపితము 1925 జనవరి వెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్.నరోత్తమరెడ్డి ఎం,ఏ

సంపుటి 16 * సంచిక 15 | హైదరాబాద్ 16-1-63 బుధవారం | 4 పేజీలు 7 నయాపైసలు

101797

నగరములో ఉత్తమ ఎథ్లెట్లు నిర్ణయం

హైదరాబాద్, జనవరి 15: జంటనగరాల్లో జరిగిన వేగంగా పరుగెడుచున్న యువకుడు సికింద్రాబాద్ కాలేజీకి చెందిన హబీబుల్ రహమాన్, రెండు దినాలుగా గోషామహాల్ స్టేడియంలో జరిగిన వార్షిక ఎథ్లెటిక్ మీట్ లో అతడు వందమీటర్లను 11.5 సెకండ్లలో పరిగెత్తాడు. 800 మీటరుల పరుగు పందెంలో కూడా అతడే గెలిచాడు. పురుషుల్లో షేక్ మహబూబ్ (సెంట్రల్ రైల్వే). మహిళల్లో జయలక్ష్మి (మహబూబియా గరల్స్ హైస్కూలు) ఉత్తమ ఎథ్లెట్లుగా నిర్ణయింపబడ్డారు. బాలుర విభాగంలో ఉత్తమ ఎథ్లెట్లుగా పెంటారావు (రైల్వేస్కూలు), అజ్రా (మజీదియా గరల్స్ స్కూలు)లు నిరయింపబడ్డారు. శ్రీమతి లక్ష్మీనరసియార్ నేడు బహుమతులు పంచారు.

తవాంగ్‌నుండి ఇంకా చైనావారు ఉపసంహరించు కోలేదు

న్యూఢిల్లీ, జనవరి 15: నేఫాలోని కామెంగ్ డివిజన్‌కు చెందిన తవాంగ్‌లో యింకా చైనావారు తిష్ఠవేసుకొనే ఉన్నారని నేడు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. కామెంగ్ డివిజన్‌లోని తవాంగ్ నుండి చైనావారు వెళ్ళిపోయారనీ భారతప్రభుత్వం తవాంగ్ లో తిరిగి పౌరపాలనను ప్రవేశపెట్టిందనీ కూడా ఆయన వెల్లడించారు.

చైనా ప్రయోజనాలకు తోడ్పడే 15 వ్యాపారసంస్థలు



గుజరాత్ గవర్నర్ మెహిదీ నవాజ్ జంగ్, ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు వారు నూతనముగా నిర్మించిన భవనాలను సంక్రాంతినాడు సందర్శించారు.

నగరంలో హౌసింగ్ బోర్డు నిర్మించిన కాలనీలు

గుజరాత్ గవర్నర్ సందర్శన

హైదరాబాదు, జనవరి 15

హైదరాబాదులోని వివిధ ప్రాంతాలందు రాష్ట్ర హౌసింగ్‌బోర్డు నిర్మించిన యిండ్లకాలనీలను గుజరాత్ గవర్నరు నవాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ బహదూర్ నిన్న సందర్శించారు. ఈ సందర్శనములో గుజరాత్ గవర్నరుతో పున్నరివాలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, హౌసింగ్‌బోర్డు అధ్యక్షులు శ్రీ ఎ. రాఘవరెడ్డి, హౌసింగ్ ఇంజనీరు, శ్రీ అజీజ్ అహ్మద్, డివిజనల్ తల్లాహౌసింగ్ యింజనీర్లు, శ్రీయుతులు షర్ఫుద్దీన్, టి. రఘు రెడ్డి, రాష్ట్రసమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టరు శ్రీ నరేంద్రలూథర్ మొదలగువారు కలరు. గుజరాత్‌గవర్నరు నవాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ బహదూర్ మొదట మధ్యతరగతి, స్వల్ప వేతనవారుల (గూపుల క్రింద నిర్మించబడ్డ పంజాగుట్ట యిండ్లకాలనీని చూచారు కిరాయకు యిచ్చే యిండ్ల పథకక్రింద యీయిండ్లను (ప్రభుత్వోద్యోగుల కొరకు) హౌసింగ్ బోర్డు నిర్మించింది. ఈకాలనీలలోవున్న బ్లాకులలో 52బంట్రగదిపెట్టు యిండ్లుకలవు. ఒంటిగదిపెట్టు యిల్లు రూ. 12500 ఖరీదుచేస్తుంది. 2 గదులుగల యిండ్లు 42 వున్నవి. ఈ ఇల్లు రు 1435 లు విలువ చేస్తుంది. ఈ యిండ్ల పథకము అమలుకు రు 12.5లక్షలు ఖర్చు అయినది. ఈ కాలనీ నిర్మాణము 3 సంవత్సరాలలో పూర్తి అయింది.

ఆసిఫ్‌నగర్ సమీపములోని ప్రేమ్‌నగరులో మధ్యతరగతి ఆర్జనాపరుల కొరకు నిర్మించబడ్డ 84 యిండ్లుగల కాలనీని మంగళ్‌హాట్ దావులోని రహీంపురాలో గుడిసెలలో నివసించే వారి కొరకు నిర్మించబడ్డ చౌకరకపు యిండ్ల కాలనీని సందర్శించారు. పయిదాబాదు, అడిక్‌మెట్, జమిస్తాన్‌పూర్ యిండ్లకాలనీలను కూడా ఆయన చూచి హౌసింగ్ అధికారులకు గృహ నిర్మాణము విషయములో సృజనాత్మకమైన సూచనలను చేశారు.

కేంద్ర కార్యాలయాలలో మధ్యాహ్న విరామం అరగంటి మాత్రమే

న్యూఢిల్లీ, జన 15

అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలోను మధ్యాహ్నం 1 గంట నుంచి 1.30 నిముషాలవరకు అరగంట మాత్రమే అల్పాహారం నిమిత్తంవ్యవధిగా నిర్ణయించబడివుందనీ, యానియమాన్ని అతిక్రమించకుండా కట్టుదిట్టముగా అనుసరించవలసి వుంటుందనీ, కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ అన్ని ప్రభుత్వ కార్యాలయాల దృష్టికి తెచ్చింది.

కొలంబో ప్రతిపాదనలపై ఇండియా విధానం

సబబుగాలేదని చైనా పత్రిక విమర్శ

పెకింగ్, జనవరి 15

సరిహద్దు వివాదంపై కొలంబో సమావేశ ప్రతిపాదనలకు భారత ప్రభుత్వం సుముఖత్వాన్ని ప్రదర్శింపలేక పోయిందని చైనా వార్తాపత్రిక టాకుంగ్‌పో అభిప్రాయ పడినది.

ఈ వివాదముపై ఎట్టి ఒప్పందము లేక సంప్రదింపులు భారతదేశ గౌరవ ప్రతిష్ఠలకు భంగము కాని విధముగా జరుగాలని ఇండియా ప్రభుత్వము కోరిందని ఒక్క తన దేశము విషయములో ఇండియా ఆలోచించిందని ఈ పత్రిక విమర్శించింది.

భారత ప్రభుత్వ ధోరణి ఈ విధముగా ఉంటే ఒప్పందము మాట అలా ఉంచి సంప్రదింపుల ప్రారంభం కావడమే కష్టమని ఈ పత్రిక ప్రశ్నించింది. "భారత ప్రభుత్వము చైనా ఏకపక్షముగా తన సైన్యాల ఉపసంహరించుకోవాలని కోరుతూ రెండవ వైపు ఖాళీ చేయండని ప్రదేశాలను ఆక్రమించుకో చూస్తున్నది. ఇట్టి కోర్కె చైనా తనకు లొంగి పోవాలనడమే తన షరతుల అంగీకరించాలనడమే

చైనా ఈ సరిహద్దు వివాదములో తొలినుండి సమన్వయభావముతో వ్యవహరిస్తున్నదని నర్దుబాటు చేసుకోదలుస్తున్నదని ఈ పత్రిక వ్రాసింది.

ఆబెటన్లందరకూ నిర్బంధ సైనికశిక్షణ

చైనా సేనల సమీకరణ వార్తలనివారాలు

డార్జిలింగ్, జన 15

కొత్తగా పెకింగ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులననుసరించి 14 నుండి 42 సంవత్సరాలలోపు టిబెటన్లందరూ నిర్బంధంగా సైనిక శిక్షణ పొందుతున్నారు. మునుపు దలైలామా నివాసభవనం పోటాలా స్వాధీనం, పంచన్ లామా జన్మ ఉండే షిగాట్సే భవనాలు యిప్పుడు సైనిక కేంద్ర కార్యాలయాలు అయినాయట. వాధులాకనుమ వద్ద ఉన్న ప్రఖ్యాత వాద్య కేంద్రం యాటుంగ్‌లో ఇప్పుడు 40 వేల మంది చైనా సైనికులు నివసిస్తున్నారు. చుంబి లోయలోనే కాక ఉత్తర సిక్కింలోని లాచెన్ లాచుంగ్ సరిహద్దులలో కూడా చైనా సేనలు భారీ యెత్తున నిలువబడ్డాయని ఇక్కడికి తెలియవచ్చింది.

మిల్లర్లు ఇవ్వకపోతే నిర్బంధ ప్రాతిపదికపై ప్రభుత్వంచే ధాన్య సేకరణ

హైదరాబాద్, జన 15

మునుపు అంగీకరించిన ప్రకారం 2.5లక్షలటన్నుల బియ్యాన్ని స్వచ్ఛందంగా మిల్లర్లు ఇవ్వకపోయేట్లయితే రాష్ట్ర ప్రభుత్వం మూతన ధాన్యం నిర్బంధ ప్రాతిపదిక మీద సేకరిస్తుందని నేడొక ప్రభుత్వ ప్రకటన వెల్లడిచేసింది.

మిల్లర్లు, ఉత్పత్తి దారులు స్వయముగా ధాన్యము యివ్వని పక్షాన వారికి ప్రోత్సాహకరంగా ప్రభుత్వం యివ్వజూపిన బోనస్ (క్వింటల్‌కు రు. 2 చొప్పున) ఉండబోదని కూడా ప్రభుత్వ ప్రకటనలోఉంది. ఈబోనస్ వద్దతి ప్రకారము మిల్లర్లకు ఉత్పత్తి దార్లకు 50 లక్షల బాకా లాభము ఉంటుంది.

ప్రభుత్వమే స్వయముగా నిర్బంధ ప్రాతిపదికమీద ధాన్యసేకరణజరిపితే 1959 ధరల ప్రకారము స్వీకరిస్తుంది. 1959లో ధాన్యం ధరలు మణుగురు. 15-50 నుండి రు, 18-50 వరకు ఉండేవి.

కొలంబో ప్రతిపాదనలపై కమ్యూనిస్టు కేంద్ర పార్టీకార్యవర్గ చర్చలు?

న్యూఢిల్లీ, జనవరి 15

భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గము నేడు క్కడ మూడు దినాల సమావేశాన్ని ప్రారంభించినది. తన ఇటీవలి విదేశీ పర్యటనపై నివేదికను అధ్యక్షుడు శ్రీ డాంగే సమావేశములో ప్రతిపాదించారు. చైనా- రష్యా సిద్ధాంత విభేదాలను గురించిన తన నివేదికను కూడా శ్రీ డాంగే అందజేశారట.

సరిహద్దు వివాదముమీద కొలంబో ప్రతిపాదనలను పరిశీలించడానికి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం చర్చించ గలదట.

దేశంలో కమ్యూనిస్టుల అరెస్టుల్ని గురించి పార్టీలోగల భిన్నాభిప్రాయాలపై కూడా పరిశీలన జరుగగలదని తెలుస్తున్నది.

ఒఫోరీఅట్టా పెకింగ్ ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 15

భారత ప్రధాని శ్రీ నెహ్రూతో కొలంబో సమావేశ ప్రతినిధుల మంత్రాలోచనల్లో పాల్గొనడానికి వచ్చిన ఘానా న్యాయమంత్రి కోఫీ అసాంటే ఒఫోరీ అట్టా నేడు కలకత్తామీదుగా పెకింగ్ వెళ్లాడు. ఆయన ఢిల్లీనుండి బయలుదేరేముందు మరోసారి ప్రధాని నెహ్రూను కలిసి ముచ్చటించాడు

చైనాకు తూర్పు జర్మనీ మందలింపు

ఇండియాతో శాంతియుత పరిష్కారానికి పూనుకోమని సలహా

బెర్లిన్ (తూర్పు), జన 15

"ఇండియాతో చైనా వారి హద్దు వివాదం అనవసరం. అది సత్వరము శాంతియుతముగా పరిష్కారము కావాలని కోరుతున్నాం. ఈ వివాదం విషయము చైనా మాశేమీ చెప్పమా లేదు, మాతో ఆలోచించనూ లేదు" అని తూర్పుజర్మనీ కమ్యూనిస్టు వార్తకుడు హెర్‌హాల్టర్ యుల్‌బ్రిట్స్ అన్నాడు.

తూర్పుజర్మనీ సోషలిస్టు యూనిటీ (కమ్యూనిస్టు) పార్టీ కాంగ్రెసులో నేడు యుల్‌బ్రిట్స్ మాట్లాడుతూ ఇండియాతో తమకు సత్సంబంధాలు ఉన్నాయనీ వాటిని ముమ్మందుకొనసాగించుకో దలుస్తున్నామనీ కూడా ప్రకటించారు.

రష్యాప్రధాని కృశ్చేవ్ కూడా యీ సమావేశానికి హాజరయ్యాడు.

తనవిశ్వాసానే నేడిక్కడ పై ఉన్న కృశ్చేవ్ వంకచూస్తూ యుల్‌బ్రిట్స్ చైనా శాంతియుత సహజీవన విధానాన్ని పాటించాలనే కోర్తున్నామన్నాడు.

ఈ సమావేశానికి 4500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కృశ్చేవ్ రాగానే జయజయధ్వానాలతో హర్షధ్వానాలతో స్వాగతమిచ్చారు.

బెర్లిన్ సమస్యపై అమెరికా రష్యాల చర్చల ఒక ఒప్పందానికి దారితీయవచ్చునని కూడా యుల్‌బ్రిట్స్ తన ప్రసంగములో తెలిపాడు.

కందుకూరి స్మారకార్థం తపాలాబిళ్ళ వేయరట

న్యూఢిల్లీ, జన 15

కందుకూరి వీరేశలింగం పంతులు స్మారకార్థం భారత ప్రభుత్వ పోస్టు మరియు టెలిగ్రాఫ్ శాఖవారుతపాలాబిళ్లను ప్రచురిస్తారని ప్రచారమయిన వార్త సరికాదని అట్టి నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోలేదని అధికారికముగా తెలిసింది.

నేడే మళ్లీ కాశ్మీర్ చర్చలు

ఢిల్లీకి పాక్ ప్రతినిధివర్గం ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 15

రేపటినుండి ఢిల్లీలో ప్రారంభం కానున్న కాశ్మీర్ చర్చల్లో పాల్గొనే నిమిత్తం పాకిస్తాన్ పరిశ్రమలమంత్రి భుట్టో నాయకత్వాన 9 మందిగల ప్రతినిధి వర్గంఢిల్లీచేరింది.

విమానాశ్రయంలో యీప్రతినిధి వర్గానికి సర్దార్ స్వర్ణసింగ్, కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ గుండేలియా, భారత హైకమీషనర్ శ్రీ పార్థసారథి స్వాగతమిచ్చారు. పాకిస్తాన్ హైకమీషనర్ ఆగాహిలాలీ, బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోరెబూత్‌లుకూడా హాజరయ్యారు.

విమానాశ్రయంలో జర్నలిస్టుతో ఒకప్రకటనచేస్తూ ఉభయ దేశాల స్నేహపూర్వకసంబంధాలకు తక్షణ పరిష్కారావశ్యకతగల కాశ్మీర్ సమస్యపై జరుగనున్న చర్చలు తగు ఫలితాలనీయగలవన్న ఆశాభావం వెల్లడించాడు. సర్దార్ స్వర్ణసింగ్ ముక్తపరిశ్రమగా ప్రసంగిస్తూ యీ చర్చల్లో సమాన ప్రాతిపదికపై వ్యాయపూర్వకమైన నిర్ణయాలు జరగడానికి ఇండియా తమకు సహకరిస్తుందని తాను ఆశిస్తున్నామని అన్నాడు.

రేపటినుండి నాల్గు దినాల పాటు యీ కాశ్మీర్ చర్చలు సర్దార్ స్వర్ణసింగ్ కార్యాలయం ఉన్న రైల్ భవన్‌లో జరుగుతాయి

మహ్మదలీ ప్రకటన

నేడు లాహోర్‌లో పాకిస్తాన్ విదేశాంగమంత్రి మహ్మదలీ విలేకరులతో మాట్లాడుతూ కాశ్మీర్ విషయములో ఇండియా నిజంగా సమస్యనుకుంటున్నదో పాకిస్తాన్ తెలుసుకోదలిచిందనీ అందువల్ల రేపటినుండి ప్రారంభమయ్యే చర్చల పట్ల ఆశాభావంతో పాటు జాగ్రత్తాదృష్టికూడా తనకు ఉన్నదనీ అన్నాడు. ప్లెబిసైట్ మాటే లేదని భారతప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు కదా అని ప్రశ్నించగా మహ్మదలీ శ్రీ నెహ్రూ కాస్సేపు ఒక ప్రకటన మరో కాస్సేపు ఇంకో ప్రకటనా చేస్తారనీ పరిస్థితానికి ఆయన ప్రకటనలు నిర్లక్ష్యం చేసి పాకిస్తాన్ వదువవలసిందే నని అన్నాడు. ఈ చర్చలు విఫలిస్తే ఇక తాము "వంతెన" దాటవలసి ఉంటుందని మహ్మదలీ ప్రస్తావించాడు.

చైనాతో పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంపై వచ్చేవారం మధ్య ప్రాంతాలలోనంతాలుజరుగుతాయనీ చైనాకు దురాక్రమణోద్దేశాలేమీ లేవనీ ఒక ప్రశ్నకు మహ్మదలీ జవాబిచ్చాడు.

బ్లాక్ లిస్టులో వేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం

హైదరాబాద్, జనవరి 15

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముహాయిదరాబాద్, గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ, మరికొన్ని స్థలాలలో ఉన్న కొన్ని సంస్థలను వాటికి చైనా వారితో ప్రమేయము సంబంధాలూ ఆ సంస్థల నిర్వహణలో చైనావారి ప్రయోజనాలూ ఉన్నకారణముతో బ్లాకులిస్టులో చేర్చింది. ఆ సంస్థలతో ప్రభుత్వశాఖ లేవీ ఎట్టి సంబంధాలూ ఉంచుకోరాదని కూడా రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్లాక్ లిస్టులో వేసిన చైనా వ్యాపార ప్రయోజనాలున్న సంస్థలు ఇవి:

నవభారత్ ఎంటర్ ప్రైయిజెస్ (ప్రయివేట్) లిమిటెడ్, హైదరాబాద్; న్యూ పెకింగ్ చైనీస్ రెస్టారెంట్, హైదరాబాద్-సికింద్రాబాద్ నాంకింగ్ చైనీస్ రెస్టారెంట్, సికింద్రాబాద్; జాన్‌లీ అండ్ కంపెనీ, హైదరాబాద్ - సికింద్రాబాద్; గ్రేట్ పాంగైడయర్ అండ్ క్లీనర్స్, హైదరాబాద్ (హిమాయత్‌నగర్); న్యూ పాంగైడయర్స్ అండ్ క్లీనర్స్, హైదరాబాదు (కాచిగూడా). చైనీస్ రెస్టారెంట్, విశాఖపట్నం; రోహిణీ అండ్ కో, షూమార్ట్, విశాఖపట్నం; చైనీస్ షూమార్ట్, విశాఖపట్నం; కెన్యూన్ అండ్ కంపెనీ, షూమార్ట్ విశాఖపట్నం; ది ఆంధ్రా ట్రేడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గుంటూరు; ఎన్. వీరయ్య అండ్ సన్స్, పరుచూరు; గుంటుపల్లి అండ్ కంపెనీ, గుంటూరు.

ప్రజలకు, కంసాలులకు బంగారం వ్యాపారులకు: కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ, జన 15: బంగారము కంట్రోలు నిబంధనలు ఉల్లంఘించేట్లయితే ప్రజలకు, కంసాలులకు, బంగారం వ్యాపారస్తులకు నిబంధనల ప్రకారం జరిమానాలు, 6 నెలలనుండి 2 సంవత్సరాలదాకా జైలుశిక్షలు నిర్దాక్షిణ్యంగా విధింపబడగలవని కేంద్ర ప్రభుత్వాధికారులు తు. చ. తప్పకుండా బంగారంకంట్రోలు నిబంధనల అమలుపరుస్తూ వాటిని ఉల్లంఘించే వారిని పట్టుకోగలనని నేడు కేంద్రప్రభుత్వం ఒక హెచ్చరిక ప్రకటనను విడుదలచేసింది. దేశ అంతరపరిస్థితిలో దేశరక్షణార్థం ప్రభుత్వం బంగారము సేకరణకు ఉద్దేశించి అమలుకుతెచ్చిన నిబంధనల్ని ఉల్లంఘించడము క్షమింపరాని దేశద్రోహమని తిరిగి హెచ్చరించబడింది.

అనుమానంకలిగితే అధికారులుఎవరి ఇంటికైనావచ్చి సోదాచేయవచ్చునని కంట్రోల్ నిబంధనల్లో ఉన్నవిషయం ప్రజలదృష్టికి తెస్తూ కొన్ని నగరాల్లో ప్రజలు ఎత్తడబ్బయినా వెచ్చించి బంగారంఆభరణాలు- 14 కారట్లకు మించిన బంగారముకలిగి కొంటున్నారనితెలిసిందనీ అలాకొనడము, అమ్మడము, 14 కేరట్లకుమించిన బంగారంతో ఆభరణాలు కంసాలులచేయటము దేశద్రోహమనీ నేటి కేంద్రప్రభుత్వప్రకటనలో పునఃహెచ్చరించబడింది.

కటాంగా వేర్పాటు అంతమైనట్లు షోంబే ప్రకటన: ధాంట్ హర్షం

ఎలిజబెత్‌విల్, జన 15

షోంబే ప్రకటన పరిశీలనం షోంబే, ఆతని మంత్రులు కోల్వెజి నుండి ఎలిజబెత్ విల్‌కు చేరుకొని కాంగో పురోగతిరక్షణకై ఉథాంట్ పథకాన్ని అమలు పరచడంలో పూర్తిగా సహకరిస్తారని తెలుస్తున్నది. ఉథాంట్ పథకములో ఉన్నట్లు షోంబేకు, ఆతని మంత్రులకు కటాంగా అధికారులు ఏజంట్లందరకూ కాంగో కేంద్ర ప్రభుత్వం భద్రత విషయంలోనుతమాధికారపరిధిలోనున్న గ్యారంటీ ఇవ్వాలని కూడా షోంబే తన ప్రకటనలో కోరాడు.

బెల్జియం నుండి కాంగో స్వాతంత్ర్యం పొందిన 1960 జూన్ నుండి తయారైన ఈ కటాంగా వేర్పాటు సమస్య పరిష్కారానికి యీ షోంబే ప్రకటన దారితీస్తున్నట్లు తోస్తున్నది.

కోల్వెజిలో కటాంగా మంత్రి మండలి సమావేశమై కటాంగా అంతటా సమితి అధికారులు వేసినట్లు ఎక్కడికయినా ప్రవేశించే స్వేచ్ఛ ఇవ్వడానికి నిర్ణయించినట్లు ఉథాంట్ ప్రకటన ద్వారా కూడా తెలుస్తున్నది. షోంబే ప్రకటనను ఉథాంట్ ఆహ్వానిస్తూ సమితి సర్వ సహాయం అందజేయగలదనీ షోంబే తన ఉద్దేశాన్ని సత్వరము మాట తప్పకుండా అమలు జరుపాలనీ ఆశాభావం వెల్లడించాడు.

కటాంగా వేర్పాటు అంతముచేయడానికి షోంబే తన సన్నద్ధతను తెలుపుతూ చేసిన ప్రకటనను లియోపాల్డు విల్‌లోని బెల్జియన్ రాయబారి కాంగో ప్రధాని సిరిల్ అడౌలాకు అందజేశాడు. వెంటనే కాంగో కేంద్ర మంత్రిమండలి ఆ ప్రకటనను పరిశీలించడానికి అత్యవసర సమావేశము ప్రారంభించినట్లు లియోపాల్డు విల్ నుండి తెలుస్తున్నది.

దేశం మొత్తం మీద పది లక్షల మంది హోంగార్డులు

న్యూఢిల్లీ, జన 15

దేశంమొత్తం మీద గ్రామాల్లోనూ నగరాల్లోనూ కలిపి 10 లక్షల మంది హోంగార్డు దళాలను భారత ప్రభుత్వం తయారుజేయ నిర్ణయించింది.

రాష్ట్రాలకు ఈవిషయాన్ని తెలియజేస్తూ కేంద్ర హోంశాఖ ప్రతి రాష్ట్రంలోని హోంగార్డుల్ని ఆ రాష్ట్రంలోనే ఉంచుకోమని సూచించింది. దేశమంతటా ఒకే పద్ధతిని ఈహోంగార్డుల శిక్షణ నిర్వహించబడుతుంది.

హోంగార్డు దళాల విధులు ఇవి: (2) పోలీసు దళాలకు సహాయముగా నిలిచి అంతరిక చరిత్రను శాంతపడడం (2) విమాన దాడులు, అగ్ని ప్రమాదాలు, వరదలు, అంటువ్యాధులు ప్రమాదాలేర్పడినప్పుడు సాయపడడం (3) దేశరక్షణ వ్యవహారాలకు సంబంధించి కార్యక్రమాల్లో కార్మికుల వలె పనిచేయడం (4) అత్యవసర సమయాలలో మోటారురవాణా, అగ్నినిర్వాపక దళాలు, నర్సింగ్, ప్రథమ చికిత్స, విద్యుచ్ఛక్తి సప్లయిలనుసర్వహించడం. హోంగార్డుల్లో చేరేవారు 16-40 సంవత్సరాలలోపువారై ఉండాలి.

శ్రీ పృథ్వీరాజ్‌కు రాష్ట్రపతిచే అభినందన గ్రంథ బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 15

పదవీవిరమణ పొందుతున్న శ్రీ పృథ్వీరాజ్ కపూర్‌కు నేడు రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఒక అభినందన గ్రంథాన్ని బహూకరించారు.

దేశములో నాటకకళ పునరుద్ధరణకు శ్రీ పృథ్వీరాజ్ కృషిని రాష్ట్రపతి ప్రశంసిస్తూ అనుపమాన ప్రజ్ఞగల సృజనాత్మక నటుడని పేర్కొన్నారు. రాజ్యసభా సభ్యుడుగా శ్రీ పృథ్వీరాజ్ నిజాయితీగల సభ్యుడు కూడా రాష్ట్రపతి ప్రశంసించారు

కాంగ్రెసు పతాక నిర్మాత శ్రీ పింగళి వెంకయ్య సన్మానం

విజయవాడ, జనవరి 15

గాంధీజీ ఆదర్శాలను ప్రతిబింబించుతూ కాంగ్రెసు కు త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన ప్రఖ్యాత దేశభక్తుడు శ్రీ పింగళి వెంకయ్య (84)ను నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో 25 వేల రూపాయలు సమర్పించి సన్మానించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ పింగళి వెంకయ్య కృష్ణాజిల్లా భట్లపెనుమర్రులో జన్మించారు. ఆయన బోయర్ యుద్ధంలోసిపాయిగాకూడా పనిచేశారు. యుద్ధమునుండి తిరిగివచ్చి స్వాతంత్ర్యోద్యమంలోపాల్గొనేముందా ఆయన కృష్ణాజిల్లా వ్యవసాయసంపత్తిని గురించి పరిశోధనలుచేశారు. 1921లో విజయవాడలోఏ.ఐ.సి.సి.సమావేశాలు జరిగినప్పుడు మహాత్ముని కోరికపై శ్రీ పింగళి వెంకయ్య కాంగ్రెసు పతాకాన్ని రూపొందించారు.

నేటి సన్మాన సభలో పలువురు శ్రీ వెంకయ్యనభివందిస్తూ ప్రసంగాలు చేశారు. శ్రీ వెంకయ్య వృద్ధాప్యంలో పరైన ఆర్థిక స్తోమతలేక చాలా దారిద్ర్యజీవితం గడుపుతున్నారు, ఆయనను రాష్ట్రప్రభుత్వముగాని కేంద్ర ప్రభుత్వముగాని ఆదుకోవాలనికూడా సూచనలు చేయబడుతున్నాయి

అలహాబాదులోని "ఆనందభవనం" అను నాటకసంస్థ తరపున యీ అభినందన ప్రగంధ బహూకరణోత్సవం నిర్వహించబడింది. శ్రీ మౌళీచంద్ర శర్మ ప్రముఖగాయకుడు శ్రీ డి ఎన్ బాధ్ తాకూర్ కూడా ప్రసంగించారు.

దర్శించండి:

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

పశు ప్రదర్శన బహుమతి ప్రదానం

(మాజీ ఉపముఖ్యమంత్రి)

శ్రీ కె. వి. రంగారెడ్డిగారిచే

నేడు సా॥ 6-0 గం॥

బహుమతులు పంచబడును

జాతీయరక్షణనిధికి రు: 25,000/- విరాళమునకు సహాయపడండి.

(Ex 69-23)

లెబనాన్ ప్రధాని ఇండియా, పాకిస్తాన్‌ల పర్యటన

బేరుట్, జనవరి 15

లెబనాన్ ప్రధాని రఫీక్‌రామె భారత, పాకిస్తాన్‌ల పర్యటనకు ఆ దేశాల ఆహ్వానముపై నేడు బయలు దేరారు. వీరు భారతదేశములో పదిరోజులు పాకిస్తానులో పదిరోజులు ఉంటారు. వీరి వెంట లెబనాన్ విదేశాంగ మంత్రాంగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫౌద్ అమున్ ఎయిర్ ఫోర్స్ కమాండర్ కర్నల్ ఎమిలి బూస్తా, మరికొందరు అధికారులు ఈ దేశాల పర్యటిస్తారు.

బోధన్ పరిసర గ్రామాలలో కలరా

(మా విలేఖరి)

నిజామాబాదు, జనవరి 15

బోధన్ పట్టణ పరిసర గ్రామాలందు కలరా కలదు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి కలరా సోకిన గ్రామాలను సందర్శించి తగుసలహాలు ఇచ్చారు. కలరా 72 మందికి సోకగా 15 మంది చనిపోయారని తెల్పినది. నిన్న కూడా 9 మందికి సోకగా మగ్గురుమరణించారని వార్త. కలరా వ్యాధివల్ల ఈ ప్రాంతము ప్రజలలో చాలా ఆందోళనముగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ వారు ఈప్రాంతములో కలరాను కట్టుదిట్టము చేయుటకు తగుచర్యలు తీసుకొనుట అవసరము.

నిజామాబాదు బీడీ మజ్‌దూర్ సంఘ కార్యవర్గం

నిజామాబాదు బీడీ మజ్దూర్ సంఘ పర్యవేక్షణ సమావేశము జరిగి ఉపాధ్యక్షులు శ్రీ రాన సాయన్న, ఉపకార్యదర్శులు శ్రీయుతులు ఆర్. వి. సాయన్న, యం. రాజారాం, వి. రాజారాంలు పెట్టుకొన్న రాజీనామాలపై చర్చించి మంజూరు చేసినది.

పోయిన యౌవనము!

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవములో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించటానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 9 గం॥ నుంచి 1 వరకు
సా॥ 5 గం॥ నుంచి 9 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
Estd. 1947
వాంపల్లిచమన్, పబ్లిక్‌గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

జీపలా

గ్రైప్ వాటర్
మరియు బాలామృత్

శిశువులకు ఆరోగ్యం మరియు బలం కలిగించుటకు ఉత్తమ ఔషధం
అన్నివోట్ల దొరుకుతున్నది.

జీపలా - బొంబాయి - 18.

TELUGU

బాంబెమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు ఈ క్రింది వాటిలో స్టాకిస్టులు గూడ

* మార్బుల్ (తెలుపు అండ్ రంగులవి)
* షాబాద్ రాళ్లు (కఠినమైనవి మరియు మనుపైనవి)
* మొసైక్ అండ్ గ్లేజ్డ్ టైల్,
* రంగుల భస్మములు

5-2-997 నిజాంషాహీరోడ్,
హైదరాబాద్.

Saba.

కుళకృతి సం॥ పుష్య బ॥ షష్ఠి
ఉ॥ 10-18 హస్త శే॥ 5-9
ఉ॥ 11-41 మొ॥ 1-29 వరకు
(శాలివాహన శకము: 28-10-1884)
16-1-1968 బుధవారము

"భూతంబులు నింద్రియ సంఘాతము సత్త్వాదిగుణ నికాయముగాయం బైతోఁచు టెఱిఁగినను ధర్మేతర కృత్యములు సేయు నేనరుఁడనఘా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

16 జనవరి 1968

బుధవారము

కొలంబో ప్రతిపాదనలు

—(o)—

కొంత కాలముక్రింద కొలంబో నగరములో తటస్థ రాజ్యాలని చెప్పబడు ఆరు రాజ్యాల ప్రతినిధులు సమావేశమై ఇండియా-చైనా సంఘర్షణ నివారణకై కొన్ని ప్రతిపాదనలను సిద్ధము చేసిన సంగతి పత్రికా పాఠకులకు తెలిసియే యున్నది. అమీదట కొలంబో ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే పెకింగ్‌కు వెళ్ళి ఇండోనేషియా ప్రతినిధితో పాటు చైనా అధినేతలకు యీ ప్రతిపాదనలను వివరించియుండెను. ఈ ప్రతిపాదనలను పరిశీలించినతర్వాత చైనా కమ్యూనిస్టు నియంతలు సహకార ధోరణిని వ్యక్తము చేసినట్లు ప్రకటితమైనది. ఈ సహకారధోరణి అనగా అర్థమేమిటో స్పష్టముగా తెలియదు. మరికొన్ని వార్తల ప్రకారము పెకింగ్ అధినేతలు యీ ప్రతిపాదనలకు అనుకూలముగా లేనట్లు తెలియుచున్నది. చైనా కమ్యూనిస్టు నియంతల ధోరణి, మనస్తత్వము యెవరును వివరించుటకు సాధ్యము కానిది. అందుచేత వారు ఒకమాట చెప్పి దానికి పదిఅర్థాలు కల్పించి దురాక్రమణ విధానాలకు వానిని అన్వయింపజేసినచో ఆశ్చర్యము కలుగదు.

పెకింగ్‌నుండి శ్రీమతి సిరిమావోబండారునాయకే క్రొత్త ఢిల్లీకి వచ్చి భారత ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూతో సంప్రదింపులు జరిపినది. ఆ సంప్రదింపులలో ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీఅలిసాబితో పాటు ఘానా ప్రతినిధికూడా పాల్గొనినారు. కొలంబోలో సమావేశమైన రాజ్యాలను, ప్రత్యేకముగా క్రొత్త ఢిల్లీకి వచ్చిన సిలోన్, ఐక్య అరబ్ రిపబ్లిక్, ఘానాల కృషిని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ హర్షించినారు. రెండు రాజ్యాల మధ్య జరుగుచున్న సంఘర్షణను నివారించు కృషి సర్వదా ప్రశంసనీయమైనది. "పగ యడగించు టెంతయును శుభంబు" అన్నట్లుగా యీముగ్గురు ప్రతినిధుల చిత్తశుద్ధిని గురించి శంకించవలసిన అవసరములేదు. కావుననే భారత ప్రభుత్వము వీరికి హృదయపూర్వకమైన స్వాగతము నిచ్చినది. అయితే యీసంఘర్షణలో ధర్మపక్షమేదో, అధర్మపక్షమేదో శాంతికొరకు కృషినిసల్పుచున్న రాజ్యాలు తెలుసుకొనుట మిక్కిలి ఆవశ్యకము. కొలంబోలో శ్రీ అలీసాబి మిక్కిలి ఆసందిగ్ధముగా చెప్పినట్లు విశ్వాసఘాతుకమైన యుద్ధ ఫలితముగా సాధించిన దురాక్రమణ ఫలితాలను ఒప్పుకొనుటకు యెంతమాత్రమును వీలులేదు. శాంతి కృషిలో స్పష్టముగా కన్పించుచున్న దురాక్రమణను ఉపసంహరింపజేయుట మొట్టమొదటిమెట్టు. ఈ కార్యసాధనలో వీరు కృతకృత్యులైనచో శాంతిస్థాపన ప్రయత్నాలు సఫలము కాగలవని ఆశించవచ్చును.

ఇప్పటివరకు యీ ప్రతిపాదనల స్వరూపమేదో బహిర్గతము కాలేదు. ఈ సందర్భమున ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ చెప్పిన రెండు సంగతులు గుర్తులో నుంచుకొనవలసి యున్నది. ఎనిమిదవ సెప్టెంబరు 1962 నాటి సరిహద్దు రేఖకు చైనాసైన్యాలు తొలగిపోయిన తర్వాతనే యేవిధమైన సంప్రదింపులైనను జరుగగలవని శ్రీ నెహ్రూ స్పష్టీకరించినారు. ఈ విధానములో భారత ప్రభుత్వము యెంత మాత్రమును మార్పు చేయజాలదు. రెండవది యీ ప్రతిపాదనలనుగూర్చి పార్లమెంటు అభిప్రాయాలను తెలుసుకొన్న తర్వాతనే తమ తుది నిర్ణయము ప్రకటితము కాగలదని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించినారు. ఈ ఉద్ఘాటన మిక్కిలి సమంజసమైనది. వారమురోజుల తరువాత పార్లమెంటు సమావేశము కానున్నది. భారత ప్రజల సార్వభౌమాధికారమునకు ప్రాతినిధ్యము వహించు పార్లమెంట్ అభిప్రాయము తెలిసికొనిన తరువాత శ్రీ నెహ్రూ ఒక నిర్ణయమును గావించి దానిని కొలంబో రాజ్యాలకు అందజేయ గలరు.

చైనా-నేపాల్ సరిహద్దు

ఎల్లల నిర్ణయం జరిగిందని నేపాల్ రాయబారి ప్రకటన

పెకింగ్, జనవరి 15

గత సంవత్సరము చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి చైనా నేపాల్ సరిహద్దు ఎల్లలు పూర్తిగా నిర్ణయింపబడినవని పెకింగులోని నేపాల్ రాయబారి కైసర్ బహాద్దుర్ తెలిపారు.

చైనా నేపాల్ సరిహద్దు ఒప్పందముపై సంతకాలు చేసుకోవడానికి త్వరలో పెకింగుకు నేపాల్ ఉపప్రధాని విదేశాంగమంత్రిగారు డాక్టరు తులసిగిరి రాగలరు చైనా నేపాలుల మధ్య సరిహద్దు వివాదము గత మూడువందల సంవత్సరాల నుండి కలదని ఇది సవ్యముగా పరిష్కరింపబడిందని వీరు తెలిపారు.

కొలంబో సమావేశ ప్రతిపాదనలు

సూత్రప్రాయంగా భారతదేశం అంగీకరించినదని అలిసబ్రి

కైరో, జనవరి 15

ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబోలో సమావేశము చేసిన ప్రతిపాదనల భారతప్రభుత్వము పార్లమెంటుకు నివేదించి అంగీకరించిన దంతే సూత్రప్రాయముగానయినా ఈ ప్రతిపాదనల చైనాతో సంప్రదించుటకు భారతప్రభుత్వము అంగీకరించినదని గ్రహింపవచ్చని ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రధాని వింగ్ కమాండర్ అలిసబ్రి గతరాత్రి తెలిపారు.

ఆలేరులో శిశు ప్రదర్శనం

ఆరోగ్యవంతులైన 6 గురికి బహుమతి ప్రదానం

నల్లగొండ, జన 15

స్త్రీలకు కుటుంబనియంత్రణ, శిశు సంక్షేమం, దర్జీపని తదితర మహిళా సంక్షేమ కార్యక్రమాలతో తగుశిక్షణ యివ్వడానికై ఆలేరు లో ఇటీవల స్థానిక సమితి ఆధ్వర్యాన మహిళలకు ప్రత్యేకముగా ఒక శిక్షణ శిబిరము మూడు రోజుల పాటు నిర్వహించబడినది. దీనిలో 50 మంది శిక్షణ పొందారు. ఈ సందర్భములో నడుపబడ్డ శిశుప్రదర్శనములో ప్రదర్శనకు వుంచబడ్డ శిశువులలో ఎంపిక చేయబడ్డ 6గురికి (పసిపిల్లలకు) బహుమతులు యివ్వబడినవి. ఆలేరు సమితి అధ్యక్షులు శ్రీ ఎ. పున్నారెడ్డి బహుమతి ప్రదానముచేశారు.

భారతదేశ ఎగుమతి వ్యాపార ఇబ్బందుల

మద్రాసులో ఈనెల 20వ తేదీన పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 15

బర్మా, హాంగ్ కాంగులలో తన సరుకుల అమ్మకములో భారతదేశము జపాన్ కమ్యూనిస్టు చైనాల నుండి తీవ్రమైన పోటీని ఎదుర్కొనవలసి వస్తున్నది.

ఈనెల 20వ తేదీన మద్రాస్‌లో సమావేశముకానున్న వాణిజ్యబోర్డు ఆయాదేశాల వారిగా భారతదేశము చేసే ఎగుమతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎగుమతుల పెంచడానికి తీసుకోవలసిన చర్యల పరిశీలింపగలదు, మనం ఆర్థికాభివృద్ధి సాధనకయి చేసుకున్న ఎగుమతులకు డబ్బు చెల్లించడానికి విదేశీమారక దర్యాన్ని ఎక్కువగా సంపాదించవలసిన అవసరము కలదు.

1962లో ఏప్రిల్ నుండి నవంబర్ వరకు భారతదేశము రు. 461 కోట్ల ఎగుమతి వ్యాపారాన్ని చేసింది. ఈ మొత్తము 1961లో అదే కాలములో పోల్చిచూస్తే రు. 18 కోట్లు అధికం. కాని భారతదేశము ఆగ్నేయ ఆసియా దేశాలతో చేసే వ్యాపారము ఈ కాలములో చాలాతగ్గినది.

సంక్రాంతిపండుగనాడు నిర్బంధాలు

బజార్లోపతంగులెగురవేసినందుకు

హైద్రాబాద్, జనవరి 15

సంక్రాంతి పండుగ సందర్భములో నగర వీధులందు పతంగులు యెగురవేయరాదని నగర పోలీసు కమిషనర్ విధించిన విచిత్రాజ్ఞలను ధిక్కరించిన కారణాన పోలీసు అధికారులు జంట నగరాలలోని పబుపురిని నిర్బంధంలోకి తీసుకున్నారు. పతంగులు యెగురవేయుటవల్ల ప్రమాదము జరిగినట్లు నిన్న సాయంత్రమువరకు ఫిర్యాదు లేవి పోలీసు అధికారులకు చేరలేదు.

(ఎ. ఎస్. ఎస్.)

ఫిబ్రవరి 2 న కాంగ్రెసు అధ్యక్షుని రాక

హైద్రాబాద్, జనవరి 15

ఫిబ్రవరి 2వ తేదీన కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ సంజీవయ్య ఢిల్లీ నుండి ఇక్కడికి వస్తారు. కాంగ్రెసు అధ్యక్షులు తిరిగిఢిల్లీకివెళ్ళేముందు కృష్ణా, గుంటూరు జిల్లాలలో వారుగురోజులు పర్యటిస్తారు.

అమెరికా ఓట్లేస్ గిస్ విచ్ బే రాక

బొంబాయి, జనవరి 15

అమెరికా సముద్ర విమానం యు. ఎస్. ఎస్. గిస్ విచ్ బే వారుగురోజుల సుహృద్భావ పర్యటనపై యిచటికి వచ్చింది.

ఈ విమానం బొంబాయి రేవులోనికి ప్రవేశించగానే గౌరవ సూచకముగా 21 తుపాకుల వ్రేల్చింది. భారత నౌకాదళము ప్రతిగా 21 మార్లు తుపాకుల వ్రేల్చినది.

జనవరి 17న పోస్టాఫీసులకు సెలవు

న్యూఢిల్లీ, జనవరి 15

స్వామి వివేకానంద జయంతి సందర్భముగా ఈనెల 17వ తేదీన దేశవ్యాప్తముగా పోస్టాఫీసులకు సెలవు ఉంటుంది.

ఎల్లారెడ్డి తాలూకాలో రు. 80 వేలు వసూలు

(మా విలేఖరి)

నిజామాబాద్, జనవరి 15

ఎల్లారెడ్డి తాలూకాలో జాతీయ రక్షణనిధికయి 80 వేలు వసూలు చేయబడినది. యింకా 20 వేలు త్వరలో వసూలుచేయుటకు నిశ్చయించారు పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ యల్. శేషారెడ్డి, బి. డి. ఓ. లు తగుశ్రద్ధ తీసుకొని గ్రామాలకు వెళ్ళి నిధులను సేకరించుచున్నారు.

వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల హెచ్చింపు

అదనముగా ఏటా 3వేల డాక్టర్ల తయారీకి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 15

ప్రతి సంవత్సరము అదనముగా 3వేల డాక్టర్ల తయారు చేయడానికయి కేంద్ర ఆరోగ్య మంత్రాంగము వైద్యకళాశాలలలో సీట్ల సంఖ్యను పెంచవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాల కోరినిర్ణయించింది.

తగు బోధనా సౌకర్యాలున్న మన దేశంలోని 71 వైద్యకళాశాలలలో అడ్మిషన్ సీట్ల సంఖ్యను పెంచుటకుగాను ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఒక ప్రతిపాదనను ఆమోదించింది. ఈ సీట్ల హెచ్చింపు కార్యక్రమము వచ్చే విద్యాసంవత్సరం నుండి అమలులోనికి రాగలదు

మూడవ ప్రణాళిక కాలములో ఏర్పరచవలసిన 18 వైద్యకళాశాలల్లో ఇప్పటివరకు పదకొండు కళాశాలలు అస్థిత్వములోనికి వచ్చాయి. రక్షణ అవసరాలకు మాత్రమే కాక పౌర అవసరాలకు గూడా డాక్టర్ల కొరత కలదు. వైద్యకళాశాలల విస్తరణకయి కేంద్రము ఇవ్వగల సహాయము వివరాలు ఇప్పుడు రూపొందింపబడుచున్నవి. ఈ అత్యవసర కాలపు పథకాలకు గాను కేంద్రము రాష్ట్రాలకు నూటికి నూరు శాతము సహాయము ఇస్తున్నది.

సిలోన్ ప్రధాని కొలంబో ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 15

సిలోన్ ప్రధాని సిరిమావో బండార్‌నాయకే నేటిఉదయము ఇచ్చటి నుండి బొంబాయి మీదుగా కొలంబోకు బయలుదేరింది. పాలం విమానాశ్రయములో వీరికి సాంప్రదాయకమైన వీడ్కోలు ఇవ్వబడింది. వీరిని సాగనంపిన వారిలో ప్రధాని మంత్రి నెహ్రూ గూడా కలరు. ఆమె విమానం రాత్రి 7-40 లకు బొంబాయి నుండి కూడా ప్రయాణమై వెళ్లింది.

పదిదినాల మకాంపై కాశ్మీర్ ప్రధాని ఢిల్లీరాక

న్యూఢిల్లీ, జనవరి 15

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహమద్ పదిదినాల మకాముపై మొన్న ఢిల్లీ చేరారు. నిన్న ఆయన అలిగఢ్‌కువెళ్ళి అక్కడ యూనివర్సిటీలో గౌరవపట్టా స్వీకరించారు పేరాయన ఢిల్లీవచ్చి ప్రధాని నెహ్రూను కలుస్తారు. ఆయన జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి కూడా హాజరవుతారు. జనవరి22న ఆయన కాశ్మీర్ వెళ్లుతారు.

దేశగౌరవ ప్రతిష్ఠలకు భంగకరమైన ఒప్పందాలు

ప్రభుత్వం చేసుకోబోదని ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 15

పార్లమెంట్ లోని ఇండిపెండెంట్ సభ్యుడు ప్రభాకర్‌వీర్ శాస్త్రి నిన్న ప్రధాని నెహ్రూను కలిశారు. వీరు ఒక ప్రకటనలో పార్లమెంటు పరిశీలనకు కొలంబో సమావేశ ప్రతిపాదనలు వచ్చినప్పుడు ప్రతిపక్ష వాయకులతో సంప్రదించుటకు ప్రధాని నెహ్రూ అంగీకరించారని వీరు తెలిపారు. చైనా, కొలంబో ప్రతిపాదనల పూర్తిగా అంగీకరించలేదని ఆ ప్రతిపాదనల ఉద్దేశ్యాన్ని అస్పష్టంగా ఆమోదించినటుల ప్రధాని నెహ్రూ తెలిపారని వీరు సూచించారు మన దేశ గౌరవ ప్రతిష్ఠలకు భంగకరమయ్యేటట్టి ఒప్పందాలను నిర్ణయాలను ప్రభుత్వము తీసుకోబోదని ప్రధాని తెలిపారని వీరన్నారు. దేశం అన్ని విధాలా జాగ్రత్తగా ఉండగలదని గూడా చెప్పారట.

6 పండల తులాల బంగారం పట్టుబడి

బొంబాయి, జనవరి 15

బొంబాయిలోని ఒక నగలవ్యాపారస్తుని బంధువు కారులో ఇక్కడికి 600 తులాల బంగారాన్ని దొంగచాటుగా తేగా సెంట్రల్ ఎక్సైజు శాఖ ఉద్యోగులు పట్టుకున్నారు. ఈ బంగారము విలువ రు. 66 వేలు ఉండగలదట.

రాజమండ్రిలో స్వామి వివేకానంద శతాబ్ది ఉత్సవం

రాజమండ్రి, జనవరి 15

మున్సిపల్ మ్యూజియం హాలులో వివేక ప్రచార పరిషత్తు ఆధ్వర్యములో స్వామి వివేకానంద శతాబ్ది ఉత్సవాన్ని జరుపుటకయి ఒక బహిరంగ సభ జరిగినది. కొవ్వూరు సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ కె. పురుషోత్తం ఉపన్యాసకు అధ్యక్షత వహించారు. పూర్తి ప్రసంగానికి రామకృష్ణ పరమహంస యిచ్చిన అమూల్యమైన కానుకయే శ్రీ వివేకానందులని అన్నారు. కేంద్ర పొగాకు పరిశోధక సంస్థ డైరెక్టర్ డాక్టర్ జి. యస్. మూర్తి ప్రసంగిస్తూ సాంఘికముగాను మత విషయకముగాను స్వామి వివేకానంద పూర్తి ప్రసంగాన్ని ఉత్తేజము చేశారని మన హిందూమతానికి క్రొత్త వ్యాఖ్యానాన్ని యిచ్చారని తెలిపారు.

వి. ఎల్. ఎన్. వెంకటరామయ్య, సి. కె. శర్మ, ఆవసరాల రామారావు ఎం. వెంకటాచారి, శ్రీమతి వివేకానందదేవి స్వామి వివేకానంద గొప్పదనాన్ని ఈ ఉత్సవ ప్రాధాన్యాన్ని వివరించారు.

కందుకూరి సంస్మరణ సభ

కీర్తిశేషులు కందుకూరి వీరేశలింగము శతాబ్ది ఉత్సవ సందర్భముగా యిచ్చట గతశుక్రవారము అంకరాజు శంకరరావు అధ్యక్షతన ఒక బహిరంగసభ యేర్పాటు చేయబడినది.

సమావేశారంభములో రెండు నిమిషాలసేపు సార్థక జరుపబడింది. మల్లంపల్లి సోమశేఖర శర్మ మృతికి విచారాన్ని వెలిబుచ్చుతూ శ్రద్ధాంజలి సమర్పింపబడింది.

శ్రీ శంకరరావు తమ ప్రసంగములో యువకులు పంతులుగారిని ఆదర్శముగా తీసుకొని వారి గుణగణాల అలవరచుకోవాలని కోరారు. కందుకూరి జీవితముపై ఒక డాక్యుమెంటరీ ఫిలిమును పోస్టల్ స్టాంపును తీయ సంకల్పించినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభినందించబడినవి.



ఆర్మూర్ టౌన్ మున్సిపాలిటీ చైర్‌మెన్ శ్రీ దేవిదాస్ శర్మ.

నల్లగొండ జిల్లాలోని లఘు పరిశ్రమలు

అభివృద్ధి పరిచేందుకు పథకం మంజూరీ

నల్లగొండ, జన 15

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికై నల్లగొండ జిల్లాకుగాను గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టు నొకదాన్ని రాష్ట్ర ప్రభుత్వము మంజూరుచేసింది.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచడమే ఈ పరిశ్రమల ప్రాజెక్టు మూల ఉద్దేశం. వ్యవసాయముపై ఆధారపడిన చిన్నతరహా పరిశ్రమలు అభివృద్ధి పరచబడుతాయి.

ఈ గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టు నల్లగొండజిల్లాలోని ఆరు పంచాయత్ సమితులకు, ఒక ప్రీ ఎక్స్‌టెన్షన్ బ్లాకుకు వర్తిస్తుంది. ఈప్రాజెక్టుఅమలు పరచబడే బ్లాకులు ఆలేరు, భోనగిరి, రామన్నపేట, చౌటుప్పల, నల్లగొండ మునుగోడు, నార్కెట్‌పల్లి. మూడవ ప్రణాళికలోని మొదటి సంవత్సరాలకు గాను ఉమ్మడిముడి భారత ప్రభుత్వము రు.20లక్షల కాస్కాలిక గ్రాంటునుఇచ్చింది. ఈస్కీంను అమలుపరచడానికి నల్లగొండ మునిసిపాలిటీ ప్రెసిడెంట్ టి. వెంకట నారాయణ చైర్మన్‌గా ఒక కమిటీని వేసింది. పరిశ్రమల అభివృద్ధి అవకాశాల గూర్చి ప్రాజెక్టు డెవలప్‌మెంట్ ఆఫీసర్ సర్వే జరుపుతాడు.

విషాన్నంతిని ఆరుగురికి జబ్బు

బొంబాయి, జనవరి 15

నిన్న ఆహారము తీసుకున్న తరువాత ఒక ముదుసలిస్త్రీ ఆమెకొడుకు, కూతురు, ఇద్దరుకోడళ్లు పెక్కుమార్లు వాంతులు చేసుకొని జబ్బున పడ్డారు. మరొక 50 సంవత్సరాల స్త్రీ గూడా విషాన్నముతిని జబ్బు పడినందున వైద్యచికిత్స జరుగుతున్నది.

ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లి॥
(భారత ప్రభుత్వ నిర్వహణలో)
యూనిట్ : సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు

టెండర్ నోటీసు నెం. SP/2

దిగువ నుదాహరించిన వస్తువులను ఫ్యాక్టరీ స్టోర్సుకు సప్లయి చేయుటకు ప్రఖ్యాత కంపెనీల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:

పని పేరు	కంట్రాక్టు అంచనా విలువ	డిపాజిట్ చేయవలసిన మొత్తం	టెండర్ ఫారాలు అమ్మే తేదీ	టెండర్ స్వీకరించే తేదీ	సప్లయి చేయవలసిన గడువు
సప్లయి చేయవలసిన వస్తువులు.					
(1) ఐ. ఎస్. ఐ. స్పెసిఫికేషనులు కాయవరచిన సైజులలో స్టోవ్ పేర్-ప్రెస్స్.	రు. 75,000	రు. 1,875	6-12		6 నెలలు
(2) సి. ఐ. మ్యాన్‌హోల్ కవర్సు.	25,000	625	2-04		..
(3) ఇండియన్ బాటర్ క్లాసెట్స్.	7,500	188	2-04		2 నెలలు
(4) లేవటరీ ప్లమింగ్ విస్టర్స్.	12,000	300	2-04		..

(1) టెండర్లు స్టోర్సు పర్చేజ్ ఆఫీసర్‌చే 29-1-1968 సా॥ 3-30 గం॥ ప్రాజెక్టు ఆఫీసు గాంధీభవన్, హైద్రాబాద్ నందు, తీసుకోబడును.

(2) టెండర్లు స్టోర్సు పర్చేజ్ ఆఫీసర్‌చే 29-1-1968 సా॥ 4-0 గం॥ తెరువబడును.

(3) అంశముల షెడ్యూలుతో టెండర్ ఫారము మరియు స్పెసిఫికేషనులు ప్రాజెక్టు ఆఫీసు గాంధీభవన్ హైద్రాబాద్ నందు 10-1-68 నుండి 22-1-68 వరకు ఆఫీసు పని వేళలలో ఉ॥ 10-0 నుండి సా॥ 3-30 గం॥ వరకు అమ్మబడును.

(4) టెండర్ డాక్యుమెంట్ ఖరీదు వాపసు యివ్వబడదు.

(5) ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు పంపించగలిగిన కంట్రాక్టర్లు మాత్రమే పని టెండరు చేయవలెను.

(6) గెలుపొందిన కంట్రాక్టరు ప్రాజెక్టు అధికార్లచే తుది నిర్ణయం ప్రకారం కంట్రాక్టు పొందిన 4 రోజులలోపు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

(7) కోరబడిన డిపాజిట్ పైకం ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైద్రాబాద్ నందు చెల్లించవలెను. హైద్రాబాద్ లోని ఏ షెడ్యూలుబ్యాంకులోనైన నగదు చేసుకొనుటకు వీలైన డ్రాఫ్టులను కూడా పై వారిపేర పంపవచ్చును. ఐతే చెక్కులు అంగీకరించబడవు.

(8) బయటిప్రదేశములనుండి టెండర్ డాక్యుమెంట్లు కోరే కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్ ఖరీదు చెల్లించిన రసీదుల జతపరచి, నిర్ణీత సమయములోపు పంపించవలెను. పోస్టల్ ఆలస్యములకు ఈ సంస్థ ఎట్టి బాధ్యత వహించదు.

(వి. శంకరసుబ్రహ్మణ్య అయ్యర్)
స్టోర్స్ పర్చేజ్ ఆఫీసర్.

10వ సంయుక్త వారం!

సారథి స్టూడియోస్:

ఆత్మబంధువు

దర్శకత్వం: రామకృష్ణ.

దీపక్ రాజేశ్వర్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 7-30, 10-30

—నవయుగ.

నేడే చూడండి!

శాంతినివాసం

కా॥ వాగేశ్వరరావు, శాంతారావు, రమణారెడ్డి, దేవిక, రాజసులోచన,

కమల్ టాకీస్-హైద్రాబాద్

ఆటలు: 2-00, 7-30, 10-45

టెండరు నోటీసు

(పశువుల దాహా సప్లయి)

1-4-1969 వ తేది నుండి 31-3-84 వ తేది వరకు పశువుల దాహా సప్లయిచేసే నిమిత్తము 11-2-69 తేది సాయంకాలము 3 గం॥ వరకు భద్రపాటి ప్రభుత్వ పశువులఫారం సూపరింటెండెంటుగారిచే సీలువేసిన టెండర్లు కోరబడినవి. పరకులు, దాహామెడ్యూలుకోసమా టెండరుఫారములు సెట్టుకు రు. 5-10 చెల్లించి కర్నూలుజిల్లా, ఆదోని తాలూకా, బసవాపురం ఫారం సూపరింటెండెంటు నుంచి పొందవచ్చును.

సూపరింటెండెంటు
ప్రభుత్వ పశువుల పారం (P. O.)
(Via) యమ్మిగనూరు, కర్నూలు జిల్లా.

టెండరు నోటీసు

69-84 నర్సంపేటలోని ప్రభుత్వ పశువుల ఫారమునకు అవసరమైన కోళ్ళ ఆహారము సప్లయిచేయుట నీలువేసిన టెండరులను సూపరన్ టెండెంటు శ్యాటిల్‌కం డైరీఫారంగారిచే "తేది" 5-2-69 ఉదయము 11 గంటలకు అంగీకరించబడి అదేదినమున ఉదయము 11 గంటలకు తెరువబడును. రెండుఫారములుగల నీల్లకు 5-10 నయాపైసలుచెల్లించి సూపరిన్ టెండెంట్ శ్యాటిల్‌కకు డైరీఫారం, నర్సంపేట పోస్టు ఖాజాపారం, వరంగల్ జిల్లా వారినుండి టెండరుఫారము పొందవచ్చును.

సూపరిన్ టెండెంట్
శ్యాటిల్‌కమిటి డైరీఫారం,
నర్సంపేట.

ప్రఖ్యాత సినీనటులు
పద్మనాభం, వల్లం నరసింహారావు, పెరుమాళ్లు
ప్రమీల, రాజ్యలక్ష్మి, రత్నకుమారి, రోహిణిలతో
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం, హైదరాబాద్ సమర్పించు
రేఖా అండ్ మురళీ ఆర్ట్సు మదరాసు వారు

రవీంద్ర భారతిలో

ప్రదర్శించు నాటకము

17-1-69 రాత్రి 9-30 గం॥లకు గురువారం

శాంతినివాసం

(సాంఘిక నాటకం)

రేట్లు: రూ 10/- 5/- 3/- అండ్ 1-50.

టికెట్లు దొరుకు స్థలములు.
(1) కింగ్సువే స్టోర్సు రాష్ట్రపతిరోడు, సికిందరాబాదు (ఫోన్: 72358)
(2) రవీంద్రభారతి, హైదరాబాదు (ఫోన్: 88672)
(3) ఆప్టికల్ ప్యాలెస్, అబిడ్‌రోడ్, హైదరాబాద్ (ఫోన్: 5508)

నోటు:- నాటకము తరువాత సికిందరాబాద్‌కు బస్సులు ఏర్పాటు చేయబడినవి.

ఇండియన్ డ్రగ్స్ & ఫార్మస్యూటికల్స్ లి॥

(భారత ప్రభుత్వ నిర్వహణలో)
యూనిట్: సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు

టెండర్ నోటీసు నెం. SP/1

దిగువ నుదాహరించిన పనికి ప్రఖ్యాత రవాణా, పబంట్సు రవాణా కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:

పని పేరు	కంట్రాక్టు అంచనా విలువ	టెండరు అమ్మిన ఫారం ధర	డిపాజిట్ చేయవలసిన మొత్తం	సేల్స్‌టాక్స్‌తో సహా నగదు లేక మదియార్డరు రూపేణ చెల్లించవలసిన టెండర్ డిపాజిట్	కాంట్రాక్టు గడువు
పవర్‌నగర్ రైల్వేస్టేషన్ నుండి బట్టలలో ఎక్విప్‌మెంట్ మి మరి రిను, రైల్వే బాగన్ల నుంచి దించి కూకట్‌పల్లి ఫ్యాక్టరీ సైట్ స్టోర్స్‌వద్దకు రవాణాచేసి అక్కడ దింపుట.	రు. 40,000	రు. 1,000	రు. 4-00	సంవత్సరం

(1) టెండర్లు స్టోర్సు పర్చేజ్ ఆఫీసర్, ప్రాజెక్టు ఆఫీసు గాంధీభవన్, హైదరాబాద్ (ఆం-ప్ర) నందు 21-1-1969 సా॥ 3-30 గం॥ వరకు తీసుకోబడును.
(2) టెండర్లు స్టోర్సు పర్చేజ్ ఆఫీసర్‌చే 21-1-1969 సా॥ 4-0 గం॥ తెరువబడును.
(3) అంశముల షెడ్యూలుతోగల టెండర్ ఫారము మరియు స్పెసిఫికేషనులు గాంధీభవన్ ప్రాజెక్టు ఆఫీసులో 9-1-69 నుండి 16-1-69 వరకు రెండు రోజులు కలిపి ఆఫీసు వేళలలో ఉ॥ 10-0) నుండి సా॥ 3-30 గం॥ మధ్యన అమ్మబడును.
(4) టెండర్ డాక్యుమెంట్ ఖరీదు వాపసు యివ్వబడదు.
(5) ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు పంపించగలిగిన కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండర్లు పంపించుటకు అర్హులు.
(6) గెలుపొందిన టెండరుదారు ప్రాజెక్టు అధికారులచే తుది నిర్ణయం చేయబడిన ప్రకారం కంట్రాక్టు పొందిన 4 రోజులలోపు అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను.
(7) కోరబడిన డిపాజిట్ పైకం ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ నందు చెల్లించవలెను. హైదరాబాద్‌లోని ఏ షెడ్యూలుబ్యాంకులో నైన నగదు లేనుకొనుటకు వీలైన పద్ధతిన డ్రాఫ్టులను పై వారి పేర అంగీకరించబడును. అయితే చెక్కులు అంగీకరించబడవు.
(8) బయటి ప్రదేశముల కంట్రాక్టర్లు టెండర్ డాక్యుమెంట్ల పొందదలచేయెడల టెండరు డాక్యుమెంట్ల ఖరీదు చెల్లించినట్టి మదియార్డరు రసీదుల జతపరచును సరైన వేళకు అందునట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యములకు ఈ సంస్థ ఎట్టి బాధ్యతవహించదు.
(9) భారీమినహాయింపు, సున్నితమైన పరికరములు, మరియు ఎక్విప్‌మెంట్ల నిర్వహణలో మంచి అనుభవమున్న కంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి టెండరు పంపవలెను. అట్టివారు టెండరువెంట ఇంతకుముందు నిర్వహించిన పనుల జాబితాను జతపరచి పంపవలెను. ఈ పనికి నిర్వహించుటకు కంట్రాక్టర్లు కలిగియున్న పరికరములు వాహనములను పేర్కొనవలెను. ఇట్టి సమాచారమును యివ్వని టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.

(బి. శంకరసుబ్రహ్మణ్య అయ్యర్)
స్టోర్స్ పర్చేజ్ ఆఫీసర్.

తిరిగి ఆరు తటస్థ రాజ్యాల సమావేశం

ఇండియా-చైనాల ఎదురుప్రతిపాదనలపరిశీలనకు

కొలంబో, జనవరి 15

కొలంబో సమావేశ రాజ్యాలు చేసిన ప్రతిపాదనలకు ఇండియా - చైనా ప్రభుత్వాలు చేసిన ఎదురు ప్రతిపాదనల పరిశీలనకు ప్రత్యామ్నాయాల ఆలోచించడానికి తిరిగి ఆరు రాజ్యాలు సమావేశము కావాలని ఘానా ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వాలు సిలోన్ ప్రధాని బండారు నాయకేకు సూచించాయని సిలోన్ అబ్జర్వర్ పత్రిక నేడు ప్రకటించింది.

ఘానా ఐక్య రిపబ్లిక్‌ల సూచనను సిలోన్ ప్రధాని అంగీకరించినదని గూడా ఆ పత్రిక తెలుపుతున్నది. ఢిల్లీలోనే శ్రీమతి సిరిమావోకు కైరో ఘానా ప్రతినిధులు ఈసూచన చేశారట. బహుశః ఈతదుప రి తటస్థ రాజ్యాలు కైరోలోగాని లేక ఆక్రాలోగాని సమావేశము కావచ్చు.

శ్రీమల్లంపల్లి సోమశేఖర శర్మ మృతికి సంతాపం

జంటనగరాల సైవమతపీఠంచే

హైద్రాబాద్, జన 15

జంటనగరాలలోని సైవమతపీఠం ఆధ్వర్యాన ఈనెల 18వ కవాడీగూడ శంకర ఆనంద మఠములో సంక్రాంతి ఉత్సవము జరిగింది. సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలకు చెందిన పౌరులు చాలమంది పాల్గొనియారు. రేడియో ఆర్టిస్టు శ్రీ యువటూరి చెల్లయ్య వీణకచేరి జరిగింది. శ్రీ ఎస్. మల్కారావు భగవద్గీతపైఉపన్యసించారు. కార్యక్రమము ముగింపు సమయంలో పీఠంకార్యదర్శి శ్రీ చాగంటి శంకరశాస్త్రి, శ్రీయుతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, మల్లంపల్లి భయరవ ప్రసాద్ ప్రభృతులమృతికి సంతాపం తెలుపుతూ వక్తలుప్రతిపాదించినసానుభూతి తీర్మానాన్ని పథికులు ఏకగ్రీవముగా ఆమోదించారు.

సైవమతపీఠం కార్యదర్శి వందన సమర్పణతో సంక్రాంతి ఉత్సవం ముగిసింది.

మల్లంపల్లి సోమశేఖర శర్మగారి స్మారక సభ

పామర్రు, జనవరి 15

భారతీ సమితి ఆధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయములో ఈమధ్య శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మ గారి స్మారకసభ జరిగినది. శ్రీచాగంటి శరభయ్యగారు సభకు అధ్యక్షతవహించారు.

చాలా శాలమునుంచి శ్రీ సోమశేఖరశర్మగారు చారిత్రక పరిశోధన చేస్తున్నారని, వీరి మరణమువల్ల తీరని లోటు గలిగిందని శ్రీ యుతులు జొగంటి దుర్గానుల్లిశాస్త్రునరావు, టి. వీరాంజనేయులుగార్లు ప్రసంగించి వారి ఆత్మకు శాంతిగలుగజేయ గలందుకు భగవంతుని ప్రార్థించారు.

సప్తదశ శ్రీరామద్భగవద్గీతా జ్ఞానయజ్ఞ మహోత్సవము

కవంపేట, జనవరి 15

శ్లో॥ సర్వోపనిషదో గావో దోగ్ధా గోపాల నందనః। పార్థోవత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్॥ స్వస్తిశ్రీ శుభకృత్ సం॥ పుష్య బ॥ 10 ఆదివారము నరియగు (తేది 20-1-69) నుండి పుష్య బ॥ 13 బుధవారము 22-1-69వరకు పై మహోత్సవము కవంపేటలో ఈ దిగువ మదహరించిన క్రమమున జరువనిశ్చయింపబడినది.

దేవతాస్థాపనాది ఉద్వాసనాంత మఖండ గీతాపారాయణము ప్రతిదినము ఉదయము 8 గంటలనుండి పూజాభాష్యాది పారాయణ, రుద్రాభిషేక, పంచామృత, ఆపాదులు, 10 నుండి 11 గంటలవరకు భాష్యప్రవచనము, అనంతరము తీర్థ ప్రసాద స్వీకరణము. మధ్యాహ్నము 2 నుండి 3 గంటలవరకు గీతామాహాత్మ్యాది పురాణ ప్రవచనము, సాయంకాలము 5 గంటల నుండి హరికథాది కాలక్షేపములు, రాత్రి 8 గంటలనుండి వేదశాస్త్రోక్తవ్రత ధారణాది రాజోపచార పూజా మున్నగునవి జరుగును.

పుష్య బ॥ 12 మంగళవారము (22-1-69) మధ్యాహ్నము 4గంటల నుండి 6 గంటలవరకు "ధర్మసంఘ విద్యత్పరిషద్విధి వేళము" జరుగును.

పుష్య బ॥ 13 బుధవారము (23-1-69) పగలు 10 గంటలకు శ్రీ కృష్ణభగవానునితోసహా అవభృథ స్నానము యొక్క ఊరేగింపును, తదనంతరము మహాదాశీర్వాదమును జరుగును.

వస్తువుల ధరల పట్టికలు దుకాణాలలో కట్టండి

మందుల వ్యాపారులకు
ప్రభుత్వ ఉత్తర్వులు

హైద్రాబాదు, జనవరి 15

వస్తువుల ధరలను తెలిపేపట్టికలను దుకాణాలలో ప్రదర్శనకు వుంచవలసిందని మందులు డ్రగ్గుల వ్యాపారులందరిని కోరుతూ రాష్ట్రప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసింది. ఎలాంటి డ్రగ్గులు లేక మందులను నిర్ణీతధరలకు మించి అమ్మేవారు దేశరక్షణచట్టము క్రింద శిక్షార్హులు కాగలరని ఉత్తర్వులలో ప్రభుత్వము వర్తకులకు హెచ్చరికచేసినది. మందులు డ్రగ్గులు నిర్ణీతధరలకు మించి అమ్ముతున్నారన్న ఫిర్యాదులు ప్రజల నుంచి రాకుండా వర్తకులు చూడగలరని డ్రగ్ కంట్రోలర్ ఆశిస్తున్నారు. వీటిని విపరీతధరలకు అమ్మి నేరము చేయువారిపై కఠిన చర్యలు తీసుకొనుటకు డ్రగ్ కంట్రోల్ అధికారులకుఅధికారమివ్వబడ్డట్లు ప్రభుత్వ ఉత్తర్వులలో తెలుపబడినది.

అజయఘోష్‌కు శ్రీ భూపేష్ గుప్త జోహార్లు

పాట్నా, జన 15

ప్రధాని శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న తటస్థవిధానాన్ని రాజ్యసభలోని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేష్ గుప్త గట్టిగా సమర్థించారు.

భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ కార్యదర్శి కీ॥శే॥ అజయఘోష్ వర్ధంతి సమావేశములో యీ నెల 18వ తేదిన మాట్లాడుతూ శ్రీ భూపేష్‌గుప్త ప్రధాని నెహ్రూను విమర్శిస్తున్న అభివృద్ధి నిరోధకుల నెదిరించాల్సిందిగా కమ్యూనిస్టుల్ని పిలుపిచ్చారు. కమ్యూనిస్టులు తప్ప మంచి నేతృత్వగల వారెవ్వరూ లేరనుకోడం కమ్యూనిస్టులుఆలోచించవల్సినవిషయమని, ప్రజలే మేలుచేకూర్చే శక్తిగల వారనీ కాగా ఆ ప్రజల్ని పరిఅయిన మార్క్సిస్టు-లెనినిస్టు తైఖరిని పమికరించడమే కమ్యూనిస్టుల పని అని శ్రీ గుప్త అన్నారు.

సిద్ధాంత విధానంలో గట్టిదనమూ, ప్రయోగ విధానంలో అనుకూలమైన పడలింపు పార్టీకి నేర్పిన వ్యక్తి శ్రీ అజయఘోష్ అని శ్రీ గుప్త కొనియాడారు.

బిహార్ కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం "అజయభవన్"కు ఆయన ప్రారంభోత్సవము జరిపారు. శ్రీ గుప్త ఈరాత్రి బిహార్ గవర్నర్ శ్రీ అనంతశయన అయ్యంగారిని కలిశారు కూడా.

బిజ్నేపల్లిలో రక్షణ నిధికి విరాళాలు

బిజ్నేపల్లి, జన 15

పంచాయతీసమితి బిజ్నేపల్లి రక్షణ సంఘ సభ్యులు శ్రీ ఆకుల కొండయ్య స్థానిక పంచాయతీ బోర్డు సర్పంచు ఏ. సుదర్శన్ గారల అభ్యర్థనపై గ్రామ వర్తక ప్రముఖులు శ్రీ గుంటా రాజయ్య నర్సిములు, శింగపట్నం లక్ష్మీనారాయణ, కిష్టయ్య గారలు ఒక్కొక్కరే రూ. 116 వంతున మొత్తము రూ. 580లు అప్పటికప్పుడే రక్షణ నిధికి విరాళములుగా యిచ్చిరి.

వీరి పరిశీలనలు ఒక రోజు కూలి చేసి మొత్తము రూ. 50 ముదిరాజు సంఘమువారు 80, పద్మశాలి సంఘమువారు 40 రక్షణ నిధికి సమర్పించిరి. ఒకవీర లంబాడి గ్రామంలోపలకు కష్టపడి అమ్మటానికి వచ్చి యీ విషయము తెలిసి కష్టపడిఅమ్మగా వచ్చిన రు. 1 నిరుపేద గొల్ల నర్సమ్మ కూలి చేస్తూ కూడబెట్టిన రూ.3 రక్షణ నిధికి యిచ్చెను.

స్థానిక ప్రజలు గొల్ల, చాకలి, మంగలి జాతులవారు అత్యంత ఉత్సాహముతో తమ శక్తికి మించి రక్షణ నిధికి విరాళములు ఇచ్చిరి. యీ ప్రకారము యిచ్చిన విరాళాలు మొత్తము 1000 రూపాయలు రక్షణ కమిటికి సమర్పించబడెను.

ఇంకను యీ గ్రామము నుండి 1000 రూపాయలు రక్షణ నిధికి ఇచ్చుటకు నిశ్చయించబడెను. 26-1-69 నుండి ప్రారంభం కానున్న గ్రామ వాలంటరీ దళాలలో చేరి దేశ రక్షణ కృషికి తోడ్పడుటకై యువకులు ఉత్సాహము కనబరచు చున్నారు.

మహాత్మాగాంధీ సమాధిపైపుష్పగుచ్ఛం

శ్రీ అలీసబ్రీచే సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 15

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ అలీ సబ్రీ మొన్న ఉదయం యిక్కడ మహాత్మా గాంధీ సమాధిపై భక్తిపురస్సరముగా పూలగుత్తులు ఉంచారు. ఈ సందర్భములో ఆయనవెంట ఐక్య అరబ్ రిపబ్లిక్ రాయబారి, శ్రీ కెనర్జీ కలరు.

శ్రీ సబ్రీ మహాత్మాగాంధీ సమాధిపై పూలగుత్తులుంచుతూ ఆయనను శాంతిదూతగా ప్రపంచ ప్రజలు గౌరవించి స్మృతిపథంలో నిలుపుకొంటున్నట్లు పేర్కొన్నారు.

ఈ సమాధి నిర్మాణం గురించి శ్రీ సబ్రీ ప్రశ్నించగా దీని కొరకు బెంగ్లూరునుంచి రాళ్ళు తెప్పించబడ్డాయని 1965 నాటికి దీని ఆవరణలో ఒక పరన్సు నిర్మించటం మహాత్మా గాంధి ప్రవచనాలు లిఖించటం పూర్తి కాగలవని ఆయనకు తెలుపబడినది.

కుష్ఠవ్యాధికి కొత్తచికిత్స

టోనెస్క్, జన 15

కుష్ఠవ్యాధిని గురించి అనేక వంద సంవత్సరాలుగా పరిశోధనలమజరుపుతున్న ఒక ఉక్రేనియన్ విజ్ఞానశాస్త్రవేత్త నికొలాయ్ తొర్సుయేవ్ ఈ వ్యాధి చికిత్సకు ఒకపద్ధతిని రూపొందించారు. ఈ పద్ధతిని ఆయన పర్యవేక్షణలో అప్పుడే 172 మంది కుష్ఠరోగులు చికిత్సను పొందారు. తొర్సుయేవ్ ప్రొఫెసర్ నికొలాయ్ ఒచిన్నికోవ్‌తో కలిసి కుష్ఠవ్యాధిని అరికట్టడానికి ప్రారంభంలోనే ఆ వ్యాధిని గుర్తించే ఒకపద్ధతిని గూడా రూపొందించారు.

ఇప్పుడు నికొలాయ్ తొర్సుయేవ్ సంపాదకత్వంలో కుష్ఠవ్యాధిప్రచారం ప్రారంభములోనే కనిపెట్టటం, దానికి చికిత్సను జరుపడం, ఈ వ్యాధి రాకుండా నిరోధ్యమ తీసుకోవటం మొదలయిన విషయాలను వివరించే ఒక గ్రంథము తయారు చేయబడింది.

నికొలాయ్ తొర్సుయేవ్ వయస్సు 60 సంవత్సరాలు. ఆయన 352 పరిశోధక వ్యాసాలను వ్రాశారు.

భారత ఉన్నత పాఠశాల బాలసంఘం

హైదరాబాదు, జన 15

హైదరాబాదు గోషాబాట్‌లోని భారత ఉన్నతపాఠశాల బాలసంఘ మాతవ కార్యవర్గానికి ఈ నెల 10 న జరిగిన యెన్నికలలో ఉత్కృష్టవారు యెన్నికైనారు ఈ సందర్భములో జరిగిన సమావేశానికి శ్రీ జి. ఆర్. నరసింహారావు అధ్యక్షత వహించారు.

అధ్యక్షుడు సి. ప్రమోద్‌కుమార్ ఉపాధ్యక్షుడు బి. ముత్యంరాజ్ మంత్రి జి. నర్సింహ్మ ఉపమంత్రి టి. అరవిందస్వామి కోశాధికారి టి. బాల్‌రామ్ సాహిత్యమంత్రి ఎల్. లక్ష్మీనర్సయ్య క్రీడామంత్రి బి, రవేందర్ కుమార్ ప్రచారమంత్రి కె, శివానందము సభ్యులు; జస్సీసింగ్ విజయప్రసాద్ శాంమ్సుందర్ అంజయ్య అర్జున్‌రావు శేఖర్ నరేందర్ మానిక్‌చారి, కృష్ణారావు.

ఖమ్మం పట్టణకాంగ్రెసు కార్యాలయం

రాష్ట్రమంత్రి శ్రీ ఆలపాటిచే ప్రారంభోత్సవం

(మా. వి.)

ఖమ్మం, జన 15

ఖమ్మంపట్టణ కాంగ్రెసు కమిటి కార్యాలయ ప్రారంభోత్సవం ఇటీవల రాష్ట్రపురపాలకసంఘాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారిచే జరుపబడింది.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కోట పున్నయ్య ఎం.పి. మంత్రిగారికి స్వాగతము చెపుతూ కార్యకర్తలను పరిచయము చేశారు.

కార్యకర్తల సమావేశానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కిలం సిద్ధారెడ్డి అధ్యక్షతవహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంకటరావు గారు ప్రసంగిస్తూ నూతనముగా ఏర్పడిన పట్టణ కాంగ్రెస్ కమిటిని అభినందించారు.

స్థానిక గాంధీచౌక్ మండలకాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెద్దిలక్ష్మీనారాయణ, స్టేషన్ చౌక్ మండలకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరవెల్లినరసింహారావు గారలు తమ మండల కాంగ్రెసు కమిటీల పక్షాన స్వాగతపత్రాలను మంత్రి గారికి సమర్పించారు.

శ్రీ వెంకట్రామయ్యగారుప్రస్తుత దేశ రక్షణకృషిని సమీక్షిస్తూ కార్యకర్తలు తమ బాధ్యతమ గురుతరమైనదిగా భావించి అప్రమత్తులై వ్యవహరించాలని కోరారు.

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కోనాపట్టాభిరామయ్య కృతజ్ఞతలతో సభ ముగిసింది

గ్రామసహాయకుల శిక్షణ శిబిరం

వనపర్తి, జనవరి 15

వనపర్తి పంచాయతీసమితి ఆధ్వర్యమున చిట్యాల గ్రామములో జనవరి 9 నుండి 11 వరకు గ్రామసహాయకుల శిక్షణ శిబిరము శ్రీ జనార్దన్ రెడ్డి యస్.ఇ. ఓ. గారిచే నెలకొల్పబడెను. 55 మంది గ్రామసహాయకులకు శిక్షణ ఇవ్వబడెను. శ్రీయుతులు లక్ష్మీరెడ్డి ఇ. ఓ. (అగ్రికల్చర్) మరియు లక్ష్మీకాంతరెడ్డి ఇ. ఓ. (పశుసంరక్షణ) గారలు గ్రామసహాయకులకు వ్యవసాయ అధిక ఉత్పత్తి రసాయనిక ఎరువుల ఉపయోగము మొక్కల సంరక్షణ మందుల వినియోగము మొదలగు విషయములందు తర్ఫీదు నిచ్చిరి. ఈ కార్యక్రమమునకు శ్రీ బుచ్చన్న 'పర్ పంచ్' చిట్యాల ప్రారంభోత్సవము చేసిరి.

19వ వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

(తెలుగు)

దర్శకుడు: వి. మధుసూదనరావు
సంగీతం: ఘంటసాల

రాహత్ - ముషీరాబాద్
ఆటలు: 7-30, 10-30.
—ఈస్టిండియా రిలీజ్.

8వ సంయుక్త వారం!
మహబూబ్ ప్రొడక్షన్స్ ప్రయివేట్ లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ప్రింటు-
గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం

ప్యాలెస్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్
ఆటలు: 3-15, 7-30, 10-30.
కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

నేడు, రేపు
సా॥ 2-0 గం॥
ప్రత్యేక మ్యాట్నీలు.

ఇంటిగుట్టు

శా: ఎన్. టి. రామారావు, రేలంగి, పద్మిని, రాజసులోచన.

కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

4వ సంయుక్త వారం!
ఈగల్ ఫిల్మ్స్:

ప్రొఫెసర్

(ఈస్టుమన్ కలర్)

శా: సమ్మీకపూర్, కల్పన, లలితాపవార్.
సంగీతం: శంకర్ జైకిషన్
దర్శకత్వం: లేఖ్ టాండన్

రాయల్ - హైదరాబాద్
నటరాజ్ - (సికింద్రాబాద్) (నూతన థియేటర్)
ఆటలు: 3-30, 7-30, 10.40.
మరియు ప్రకాష్- గుల్బర్గా
సాదియా- బారంగాబాద్
—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

టెండర్ నోటీసు నెం. 14

దిగువనుదాహరించిన పనులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ పి. డబ్ల్యు. డి రైల్వేలు, ఎమ్. ఇ. ఎస్. మొదలగువాటిలో రిజిస్టరయివున్న 1 తరగతి కంట్రాక్టర్ల నుండి, ప్రాజెక్టు ఇంజనీర్, సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు గాంధీభవన్, హైదరాబాద్-(ఆం. ప్ర.) చే సీల్డుటెండర్లు కోరబడుచున్నవి:

పని పేరు	కంట్రాక్టు అంచనా విలువ	టెండరు అమ్మిన ఫారం ధర	డిపాజిట్ చేయవలసిన మొత్తం	సేల్స్‌టాక్స్‌తో సహా నగదు లేక మదియార్డరు రూపేణ చెల్లించవలసిన టెండర్ డిపాజిట్ ఖరీదు	కాంట్రాక్టు చేయవలసిన గడువు
(1) హైదరాబాద్ కూకట్‌పల్లి వద్ద సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు టౌన్‌షిప్ ప్రాంతములో (పోలింగ్, మెటలింగ్, టారు పేయుట) రోడ్ల నిర్మాణము,	రు. 2,58,000/-	రు. 6 825/-	రు. 11-22	13 నెలలు
(2) కూకట్‌పల్లి టౌన్‌షిప్ ప్రాంతములో డ్రాప్స్ నిర్మాణములు స్ట్రీమ్ బాగు చేయుట,	రు. 4,15,500/-	రు. 10 890/-	రు. 25-50	15 నెలలు

(1) టెండర్లు 31-1-1969 సా॥ 3-30 వరకు తీసుకోబడును.
(2) టెండర్లు 31-1-1969 సా॥ 4-0 గం॥ కు దిగువవారిచే తెరువబడును.
(3) అంశముల షెడ్యూలుతో టెండరుఫారము, స్పెసిఫికేషనులు 16-1-69 నుండి 28-1-69 వరకు పనిరోజులలో ఉ॥ 10-0 నుండి సా॥ 3-30 వరకు అమ్మబడును.
(4) ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ పంపించగల కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండరు పంపుటకు అర్హులు.
(5) ఎమ్. డి. ఎస్. ఎస్. మద్రాసు ప్రైవేట్ మాన్యువల్ ప్రకారము పని నిర్వహించవలెను.
(6) గెలుపొందిన టెండరుదారు ప్రాజెక్టు అధికారులచే తుదినిర్ణయం చేయబడిన ప్రకారం పనిపొందిన 8 రోజులలోపు అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను.
(7) కోరబడిన డిపాజిట్ పైకం ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ నందు చెల్లించవలెను. హైదరాబాదులోని ఏ షెడ్యూలుబ్యాంకులో నైన నగదు లేనుకొనుటకు వీలైన పద్ధతిన డ్రాఫ్టులను పై వారి పేర అంగీకరించబడును. అయితే చెక్కులు అంగీకరించబడవు.
(8) కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్లు పొందుటకు పూర్వము లోకే డెయిల్ స్టేట్ పి. డబ్ల్యు. డి. రైల్వేలలో గల రిజిస్ట్రేషన్ కాపీని చూపించవలెను.
(9) బయటిప్రదేశముల లోని కంట్రాక్టర్లు టెండరు డాక్యుమెంట్లు కావలసినవారు డాక్యుమెంట్ల ఖరీదు చెల్లించిన మదియార్డరు రసీదును జతపరచి సరైన సమయములోపు అందునట్లు పంపగలరు పోస్టల్ ఆలస్యమునకు ఈ సంస్థ బాధ్యత వహించదు.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్
తేది: 28-12-1968 (టి. వీరభద్రరావు)
"గాంధీభవన్" ప్రాజెక్టు ఇంజనీర్.
హైదరాబాద్-(ఆం. ప్ర.)

నేటి రాత్రి — నేటి రాత్రి
ఎమ్. ఏ. వి. పిక్చర్స్:

ఎదురీత (తెలుగు)

దర్శకత్వం: వి. ఎస్. నారాయణ్. — సంగీతం: కె. వి. మహాదేవన్.
శా: శాంతారావు, కృష్ణకుమారి, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, గిరిజ, శారద, హేమలత.
జనంత్-హైదరాబాద్ — అలంకార్-సికింద్రాబాద్
ఆటలు: 2-00, 7-30 మరియు 10-30.
మరియు రాజరాజేశ్వరిటాకీసు- వరంగల్.

పత్రికలు, ప్రేక్షకులు ఏకగ్రీవముగా పొగడుచున్న మహత్తర చిత్రం

సాగర్ & మనోహర్

హైదరాబాద్ — సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 7-30, 10-30
కళా ప్రపూర్ణ థియేటర్స్ వారి:

ఇరుగు పొరుగు

శా: ఎస్. టి. రామారావు, కృష్ణకుమారి, జానకి, గుమ్మడి, రేలంగి, సంధ్య, సి. యస్. ఆర్, నిర్మల, బాలయ్య, గిరిజ, లోభన్‌బాబు, బాలకృష్ణ, యల్. విజయలక్ష్మి, ఇ. వి. సరోజ, భాగయ్య, రాజకుమారి.

మరియు లక్ష్మి వరంగల్ — ప్రభాత్ ఖమ్మంమెట్
—వాణి రిలీజ్

4వ సంయుక్త వారం!
విజయగోపాల్ ప్రొడక్షన్స్:

చిట్టితమ్ముడు

దర్శకత్వం: తిలక్. — సంగీతం: పెండ్యాల.
శా: శాంతారావు, రాజనాల, రమణారెడ్డి, రాజసులోచన, సూర్యకాంతం. గెస్టు వారలు: జగ్గయ్య, దేవిక.
సెలెక్టు-బొల్లారం — నూర్‌మహల్-అంబర్‌పేట
ఆటలు: 7-30 మరియు 10.30.
4వ వారం! మార్కండేయ-వరంగల్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

18-1-63 శుక్రవారం సా॥ 2-15 కు
గొప్ప విడుదల

శ్రీ విశ్వభారతి ఫిలిమ్స్:

బర్సాత్ కిరాత్

తా: మధుబాల, భారత్‌భూషన్, శ్యామ, చంద్రశేఖర్, కె. ఎన్. సింగ్,

లిరిక్స్: సహిర్ సంగీతం: రోషన్ దర్శకత్వం: సంతోషి

అశోక్- హైదరాబాద్

నేటిరాత్రి: "పైగామ్"

నవయుగ ఫిలింస్ వారి

జాతీయ రక్షణనిధి వారోత్సవం

నేడే చూడండి:

సారణీ వారి:

మహాకవి కాళిదాసు

తా: వాగేశ్వరరావు, శ్రీరంజని, రంగారావు, రేలంగి, రాజసులోచన

దర్శకత్వం: కె. రామేశ్వరరావు.

దిల్షాద్- హైదరాబాద్

ఆటల సమయం: 2-00, 7-30, 10-30.

రేపు అన్నపూర్ణా వారి: "మాంగల్య బలం"

ఆటల వేళలలో మార్పును గమనించండి

ప్రభాత్ లో 3 ఆటలు: 2-00, 6-00, 9-30

జయంతి పిక్చర్స్ వారి:

శ్రీ కృష్ణార్జున యుద్ధము

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి B. Sc. (Hons)

తా: ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, గుమ్మడి, వి. నాగయ్య, ఎస్. వరలక్ష్మి, శ్రీరంజని, శాయాదేవి, మిక్కిలినేని, కాంతారావు, చదలవాడ, కుటుంబరావు.

4 వ సంయుక్త వారం!

ప్రభాత్- హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-30

మరియు రామా వరంగల్ హనుమాన్ రాయ్‌చూర్

ప్యారడైజ్- సికింద్రాబాద్
ఆటలు: 2-00, 7-30, 10-45

మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మం

—విజయ విడుదల.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

చిట్ కాంట్రాక్టు ప్రకటన

దిగువ పనులకు టెండరు వేసిన కాంట్రాక్టర్ల నుండి, పేరొందిన సంస్థల నుండి కోరబడుతున్నవి :—

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు సుమారు మొత్తం	ఐయాకట్టు సొమ్ము మొత్తం	తదుపరి ఎఫ్. ఎస్. డి. ఐయాకట్టు సొమ్ము	కంట్రాక్టు విధము	టెండరు ఫారము ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
1.	హైదరాబాదునందున్న ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, మల్లేపల్లి- వారక్ లైట్ పర్కు పాప్పు కట్టుటకు.	రూ. న. పై. 1,09,000	రూ. న. పై. 2,725	రూ. న. పై. 2,725	లంప్ సం	రూ. న. పై. 10-20	(8) మూడు నెలలలో
2.	ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాదు, మల్లేపల్లి కొరకు ముఖ్య హాస్టల్ బిల్డింగ్సు- జి. ఎఫ్. అండ్ ఎఫ్. ఎఫ్. మరియు ఇతర భోజన హాలు, వంటశాల బిల్డింగ్సు కట్టుటకు.	3,07,000	7,675	7,675	లంప్ సం	15-30	(6) ఆరు నెలలలో
3.	ప్రభుత్వ పాలిటెక్నిక్ హైదరాబాదు, మల్లేపల్లి లో (165) విద్యార్థులకు హాస్టల్ వసతి (Under expansion scheme)లో (జి. ఎఫ్. ఎఫ్. ఎఫ్.) మరియు భోజనహాలు, వంటశాల బిల్డింగ్సు కట్టుటకు.	3,12,000	7,800	7,800	లంప్ సం	15-30	(6) ఆరు నెలలలో

1. ది. 12-2-1963 సా॥ 3-30 గంటల వరకు టెండర్లు తీసుకొనబడును.
2. టెండర్లు ది. 12-2-1963 సా॥ 4 గంటలకు తెరువబడును.
3. టెండరు ఫారములు తీసుకొనుటకు అప్లికేషన్లు పెట్టుకొను ఆఖరు తేది 8-2-1963 తరువాత వచ్చిన అప్లికేషన్లు ఏ మాత్రము సమ్మతించబడవు.
4. ది. 4-2-1963 నుంచి 12-2-1963 వరకు ఆఫీసు పనిచేయు సమయము నందు టెండరు ఫారములు, షెడ్యూలు రేట్లు మరియు స్పెసిఫికేషన్లు, అన్ని దినములయందు అమ్మబడును.
5. అటవగరముల బయట నుండి కంట్రాక్టర్లు టెండరు ఫారములు తగు సమయమునందు ముందుగా పొందవలయును. తపాలాయందు జరుగు ఆలస్యమునకు యీ ఆఫీసు ఏ మాత్రము బాధ్యత వహించదు. పైన ఉదహరించిన టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు మనియార్డరుచేసిన రసీదు అప్లికేషన్ద్వారా తగుసమయముకు ముందుగా పంపి పొందవలయును.

(సం) యం. శేషుమాధవరావు
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., హెడ్ క్వార్టర్సు సర్కిల్, మాసాబుట్యాంకు, హైదరాబాదు. (ఆంధ్రప్రదేశ్.)

Edited printed and pblished by N. NrothmReddy M. for the Golkonda Publication Ltd at Golkonda Pintinrg Press Hyderabad (A. P.)

కాళహస్తీశ్వర మాహాత్మ్యం ప్రదర్శన

హైదరాబాదు, జనవరి 15

నిన్న రవీంద్రభారతి హాలులో శ్రీ రేఖా అండ్ మురళి ఆర్ట్సు మదరాసు వారు శ్రీ కాళహస్తి మాహాత్మ్యాన్ని ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘము ఆధ్వర్యములో ప్రదర్శించారు.

శ్రీ కాళహస్తి మహాత్మ్యములో శ్రీ వల్లం నరసింహారావు కోయరాజుగా నటించి ప్రేక్షకుల మనస్సులు ఆకర్షించారని చెప్పనక్కరలేదు. శ్రీమతి ఇందిర నృత్యము అలరించగున్నది. శ్రీమతి ప్రేమి కోయపిల్లగా చక్కగా నటించినది. పెరుమాళ్ళుశాస్త్రిగా నటించి నాటకమునకు ప్రాణము పోశారు శ్రీ పద్మనాభశర్మ శాస్త్రి కొమారునిగా నటించి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించి, కవ్వించి, నాటకమునకు వన్నెతెచ్చారు. శ్రీ కూళ్ళ సత్యం, శింగు, రామచంద్రశర్మ, ఎస్. వి. రాజా, గణేశరావు తమతమ పాత్రలను బాగానే పోషించారు. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘ ఉపాధ్యక్షులు శ్రీ వసల మూర్తి చంద్రరావు మాట్లాడుచు శ్రీ రేఖా అండ్ మురళి ఆర్ట్సువారు నాటకరంగములో పేరుగాంచినవారని, నాటకములను అత్యుత్తమంగా ప్రదర్శించుచు మన్ననలు పొందారని పేర్కొన్నారు.

నాట్యకళాభిమానాన్ని శ్రీ పద్మనాభం ప్రేక్షకులకు పరిచయము చేశారు. శ్రీ వల్లం నరసింహారావుకూడ ఉపన్యసించుచు మళ్ళీ 17వ తేది 9 న్నరకు రవీంద్రభారతి హాలులో శాంతి నివాసము సాంఘిక నాటకము ప్రదర్శించబడునని తెలిపారు.

వీరు జాంగిరీ పీర్ బాబా వటం చెర్వుకి వాలుగు మైళ్ళ దూరములో గల రామేశ్వరం బండ వద్ద (మెదక్ జిల్లా సంగారెడ్డి తాలూకా) గుహలో వాలుగుమాసాలనుంచి వుంటున్నారు వీరిది గొండ్లకులం. ముప్పైతొమ్మిదు సంవత్సరాల వయస్సు వుంటుంది. వీరు ఏకాంతవాసంచేస్తూ, ప్రతిదినము సాయంకాలము వేళల చుట్టు ప్రక్కల ప్రాంతాలకు వెళ్ళి, మూలికలను సేకరించి తెచ్చి తమవద్దకు వచ్చిన భక్తులకుయిచ్చి రోగాలనయంచేస్తున్నారు.

నిజాంసాగర్ బస్ ప్రయాణీకుల పాట్లు

(మా ప్రత్యేక ప్రతినిధి)

నిజాంసాగర్, జనవరి 15

నిజాంసాగర్ తెలంగాణాలో పెద్ద ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టును సందర్శించుటకు యాత్రీకులు రోజు వస్తూంటారు.

నిజాంసాగర్ బస్సుస్టాండు మెదక్, హైద్రాబాద్, నిజామాబాద్, వాంచేడ్ (మహారాష్ట్ర) లనుంచి బస్సులు వస్తుంటాయి. కాని బస్సులు సమయానికి బయలు దేరటము గాని చేరటముగాని లేదు. ఒక్కొక్కప్పుడు బస్సులుకెడిపోవుచున్న పనికూడ తెలిసేదు. రోడ్డుపరిస్థితి మరీ అధ్వాన్నముగా ఉన్నందువలన ప్యాసింజర్లు కష్టములు చేపునికే తెల్సు నిజాంసాగర్‌కు బస్సులు పరియగు సైముకు రాకపోవటముచే ఇతర చోట్లకు వెళ్ళు బస్సులకనెక్షన్ లేక రాత్రిగడుపుటకు ప్రయాణీకులకు వేలాంటి సౌకర్యము లేదు. ఈ బస్సు స్టాండులో చోరీలు కూడ జరిగినవని తెలిసినది. పోలీసువాళ్లు స్టాండు ప్రాంతములో ఉండకూడదనే చెప్పారట. కొత్తగా వచ్చే ప్రయాణీకుల ఇబ్బందులు చెప్పనవసరములేదు. ఈ బస్సుస్టాండు సమీపమున సారాయి దుకాణము కూడ ఉన్నది. ఒక్కొక్కప్పుడు డ్రయివర్, కండక్టర్లు మత్తుగా ప్రాణి ఘర్షణ పడుచూరని తెలిసినది. బస్సుస్టేషన్ ప్రాంతములో ఒక్క దీపము కూడ లేదు. నిజాంసాగర్ నుంచి ఎలక్ట్రిక్ పవర్ము పరిసర ప్రాంతములకు యిచ్చుచున్నారు. కాని బస్సుస్టాండులో ఎలక్ట్రిక్ పవరు ఎందుకు యివ్వలేదో కారణము తెలియదు. మంచినీరు త్రాగటానికి కూడ కరువు. సముద్రము తలపయిన ఉన్నది కాని దప్పిదప్పి అని తిరిగినట్లు ఒక సామెత జ్ఞాపకము వస్తున్నది. పూర్వము ఒక వాటర్ ట్యాపు ఉండెనట. కాని దానినికూడ నిజాంసాగర్ అధికారులు బందుచేసినట్లు వినికిడి. వంద గజాల్ ద్వార ఒకబావి కొద్ది దూరంలో త్రవ్వించారు. ఏ కొద్దిగంటలో నీరు బావిలో ఉండునని స్థానికపౌరులు చెప్పారు. బావిపైన కొక్కెనకూడ లేదు. ఆర్. టి. సి. వారు బస్సుల విషయములో ఎన్నియోసార్లు తెల్పిన ఏ చర్య తీసుకొనరు. చెవిటివానిముందు శంఖూదినట్లు ఆర్. టి. సి. అధికారులు ప్రజల సలహాలను, కష్టములను మనస్సుకు పట్టించుకోరని ఒక ప్రయాణీకుడు అన్నాడు. ఆర్. టి. సి. బస్సుల పరిపాలన స్థాయి దినదినము దిగజారుతున్నది. ప్రయాణీకులు కూడ ఆర్. టి. సి. బస్సులలో ప్రయాణము సాగించుటకు అసంతృప్తిగా ఉంటారు. యెక్కువ ప్యాసింజర్లు ప్రయివేట్ సర్వీస్, లారీలలో ప్రయాణించుచున్నారు. పలు ప్రాంతముల మంచి బస్సులు మీ కాయకులు వస్తూనే ఉన్నాయి. మరి ఈ ఆర్. టి. సి. ఇక ముందుకూడ బస్సుల రాకపోకలను, నిర్వహణస్థాయిని మెరుగుపరచగలదో లేదో దురూహ్యం.

పామర్రులో శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి స్మారకసభ

పామర్రు, జనవరి 15

భారతీ సమితి ఆధ్వర్యమున శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో ఈమధ్య శ్రీ కటూరి వెంకటేశ్వరరావుగారి స్మారకసభ జరిగింది శ్రీ టి. వీరాంజనేయులుగారు సభకు అధ్యక్షతవహించారు.

శ్రీయుతులు కోగంటి దుర్గామల్లి కార్జునరావు బాగంటిశరభయ్యగార్లు శ్రీ వెంకటేశ్వరరావుగారి సారస్వత సేవను గొనియాడి తోహోద్లు అర్పించారు సంతాపతీర్మానమునుగావించిరి.

రక్షణనిధికి ఇతోధిక విరాళాలు

వరంగల్‌లో నిధిసేకరణ లక్ష్యం సాధన

హైదరాబాదు, జనవరి 15

ప్రణాళిక, పంచాయతీరాజ్య శాఖల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి జనవరి 8, 9 వ తేదీలలో వరంగల్ జిల్లాలోని 9 పంచాయతీ సమితి ప్రాంతాలలో పర్యటించారు. పెద్ద పెద్ద బహిరంగ సభలలో ప్రసంగించారు. ప్రతిచోటా కూడా జాతీయ రక్షణనిధి మిత్తము ఆయనకు విరాళాలు అందాయి. వీటి వివరాలు దిగువ ఇవ్వబడినవి: ములుగు రు 46,990-62, ఏటూరు నాగారము ప్రాంతము మంగపేట రు 24,681-80, పరకాల రు 80,800-62, వర్ధంపేట రు 48,178-06, మహబూబాబాద్ రు 21,200-60, మరిపెడ రు 21,607-98, ఘనపురము రు 55,281-04, వరదన్నపేట రు 82,678 కొడకొండ్ల రు 56,804-22 మొత్తం 8,88,767-89.

బంగారము విరాళాలు:- ఘనపురం 19 ఉంగరాలు, 1 బంగారుగాజు, కొడకొండ్ల 14 ఉంగరాలు, 8 కరణాభరణాలు, ములుగు, మరిపెడ 7 ఉంగరాలు, కొడకండ్లలో 1963 జనవరి 10వ తేదీన మంత్రికి అందజేయబడిన రు 56,804-22లతో పాటు యీ జిల్లాలో రెండురోజుల పర్యటన సందర్భములో వచ్చినమొత్తం రు 88,767-89 దీనితో కలుపుకొని వరంగల్ జిల్లాలో రు 12 లక్షలు లభించింది. దీనితో యీ జిల్లాలో నిధిసేకరణకు నిర్ణయించుకున్న లక్ష్యము పూర్తయింది.

జనవరి 10 వ తేదీన లింగంపల్లి అల్యూమినియము పరిశ్రమలసంస్థ మంత్రికి రు 10,000లకు ఒక చెక్కు సమర్పించింది. ఫలితముగా హైద్రాబాదు జిల్లా రాజేంద్రనగర్ పంచాయతీ సమితి నిర్ణయించుకున్న లక్ష్యము నిర్ధిష్టం చింది. ఈప్రాంతంలో రు 74,091-20ల మేరకు విరాళాలు లభించాయి అల్లదుర్గు పూర్వవిస్తరణజిల్లాకు చిలోని 54 గ్రామాలవారు జాతీయ రక్షణ నిధికి తొలిజానుగా రు 15,000లు సేకరించి 1963జనవరి 5 వ తేదీన రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి పర్యటనపై వచ్చిన సందర్భములో ఆయనకు సమర్పించారు.

ఆదిలాబాదుజిల్లాలో ఇప్పటి వరకు జాతీయ రక్షణ నిధికి రు 3,40,000ల రొక్కము, 425 గ్రాముల బంగారము లభించింది ఆదిలాబాదులోని అర్బన్ హైస్కూలు విద్యార్థులు, సిబ్బంది రక్షణనిధికి రు 2,000లు సమర్పించారు.

నల్గొండలోని బాగాయత్ ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘమువారు రక్షణనిధికి రు 2016లు సేకరించారు నల్గొండజిల్లా తుంగతుర్తిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు నాటకము ప్రదర్శించి రు 1000లు సేకరించారు ఈ మొత్తము రక్షణనిధికై ముఖ్యమంత్రికి నల్లగొండలో అందజేశారు.

కోదాడకు చెందిన బీడ లంబాడి కార్మికులు రు 850ల రొక్కము, 20 గ్రాముల బంగారము విరాళముగా ఇచ్చారు. పూర్యాపేట మార్కెటు సంఘము రక్షణ నిధికి రు 2,000లు సమర్పించింది.

స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ కమిటీ

చిక్కడపల్లిలో శాఖాసంఘము యేర్పాటు

హైదరాబాదు, జనవరి 15

స్వామి వివేకానంద శతాబ్ద్యుత్సవాల సందర్భములో చిక్కడపల్లి పౌరులు యీనెల 18 వ (చిక్కడపల్లి లోని) నృత్య నికేతనములో శ్రీ కె. సుబ్బారాయుడు (అడ్వకేట్) అధ్యక్షతన సమావేశమై యీ కింది వారితో కూడిన వివేకానంద రాక్ మెమోరియల్ కమిటీ స్థానిక శాఖను యేర్పాటుచేశారు స్థానిక కమిటీకి అధ్యక్షులు డా. బి. విశ్వనాథం, ఉపాధ్యక్షులు శ్రీమతి వై. సీతామహారి, శ్రీ కె. వెంకట్రామయ్య, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. వి. ఎస్. రావు, వై. రామేశ్వరరావు కె శివరామకృష్ణశాస్త్రి మరో 30 మంది ప్రముఖులు సభ్యులుగా నియమితులైనారు.

వివేకానందుని సిద్ధాంతాలు ఆయన చేసినకృషి గురించి యీనెల 17నుంచి 31 వరకు ప్రచారము చేయుటకు కమిటి సభ్యులు నిశ్చయించారు. కన్యాకుమారి గుట్ట కెదురుగావున్న గుట్టపై వెంకోల్పబోయే స్వామి వివేకానందుని కాంస్యవిగ్రహంకొరకు నిధి వసూలు చేయుటకు యీకమిటి సభ్యులు సంకల్పించారు.

మేజర్ కె.ఎస్.రావు

హైద్రాబాదు, జన 15

రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ జనరల్‌గా నియమింపబడ్డారు. ఆయన 28వ రాష్ట్రావిర్భావదినమగు 28వ తారీఖున పదవి స్వీకరిస్తారు.

టౌన్ మున్సిపాలిటీల చైర్మెన్‌లు

(1) కామారెడ్డి టౌన్ మున్సిపాలిటీ చైర్మెన్ శ్రీ కె. గంగాగౌడ్.



(2) కామారెడ్డి టౌన్ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ శ్రీ బి. కాలయ్య.

ANDHRA MATRIC

Our special coaching classes for the Matriculation Examination of the Andhra University to be held in September 1963 have just commenced. Interested candidates (boys or girls) should have studied at least up to 8th class. There is no age, language or residential restriction.

Candidates from Districts may take Postal tuition or mere Affiliation.

The course comprises five simple subjects and can be finished satisfactorily within one year. Intelligent and hard working candidates can easily save 2 to 3 years of their precious time and pass the examination in a good class facilitating their admission into college courses thereafter.

Join with confidence the biggest, the most reputed, reliable and renowned Institution of Andhra Pradesh.

PEOPLE'S TUTORIAL COLLAGE
Gunfoundry Road, Hyderabad.

మీరు లాభము పొంది జాతికి సహాయం చేయండి
మా గొప్ప బహుమతి పథకమును ఉపయోగించుకోండి.
(ఎగ్జిబిషన్ లోని స్టాల్ వద్ద మాత్రమే)
రు. 40/- లు కొన్న ప్రతివానికి భారత ప్రభుత్వ ప్రీమియం బహుమతి బాండు రు. 5/- లది ఉచితముగా యివ్వబడును.
రు. 40/- కొన్నవాటిపైన 6% తగ్గింపు గలదు.
స్టాల్స్‌ను దర్శించండి:

రుంగ్టా & కంపెనీ

(A. A.) పర్‌సిల్క్ లిమిటెడ్‌కు ఏజంట్లు.



ప్రతి నెల రు. 5-50

ఓరియంట్ పంఖాలు

అన్ని విధముల ఉపయోగమునకు పరికొత్తది

ప్రథమంగా చెల్లించవలసినది

రు. 34/-

పెలిరాడ్ రేడియోలు, బుష్ రేడియోలు
హింద్ సైకిళ్లు కూడా కలవు

మరియు

హంబర్ కుట్టు మిషనులు.

వివరములకు సంప్రదించండి:

హైర్ పర్చేజ్ ప్రమోటర్స్

బ్యాంక్ వీధి (బ్యాంకాఫ్ ఇండియా లిమిటెడ్ ఎదుట) హైదరాబాద్ (ఫోన్: C/o 6351)

62-A, మహాత్మాగాంధీరోడ్ సికింద్రాబాద్ (ఫోన్: 78871)

మీ కృతజ్ఞతకు చిహ్నాలు

హిమాలయ పరిహద్దులలో అత్యున్నత శిఖరాలపై తమ విధిని తాము నిర్వహిస్తున్న సాహసికులైన మన సైనికులు ఆహార పదార్థాలు, ఇతర సౌకర్యాల కానుకలకు సహృదయతతో స్వాగతమిస్తారు.

ఈ క్రింది వాటిలో నేటివైనా పంపవచ్చు

1. కాగితపు చాక్‌లెట్, బోర్న్-విటా, లేక ఇంకా అటువంటివి, 2. డబ్బాలలో నిల్వచేసిన కాఫీ, పాలు, 3. కాదంతాయలు, వాల్నట్లు, జీడిపప్పు, 4. బిస్కెట్లు సీట్లు (వండిన స్వీట్లు, ఉదా:- లోజెంజెస్, లెమన్, డ్రాప్స్ మొదలైనవి) 5. బ్యాటరీ రేడియో పెట్టెలు. (ముఖ్యంగా 2 వేవ్ (ట్రాన్సిస్టర్లు) 6. ఇండోర్ ఆటవస్తువులు, 7. స్పోర్ట్స్‌గేర్, 8. టాయిలెట్ వస్తువులు, 9. సీరియాడికల్స్, పత్రికలు, పుస్తకాలు.

ప్యాకెట్లలోవలవున్న వస్తువుల వివరాలను ప్యాకెట్లపై స్పష్టంగా తెలుపుతూ రవాణా ఛార్జీలను చెల్లించి ఈ క్రింది వారికి పంపవచ్చు.

1. అడ్మినిస్ట్రేటివ్ కమాండెంట్, హెడ్ క్వార్టర్సు, సికింద్రాబాద్ స్టేషన్, బోలారం. లేక
2. స్టేషన్ కమాండర్, ఎయిర్ ఫోర్సు స్టేషన్, బేగంపేట, హైదరాబాదు. లేక
3. శ్రీ యం. హెచ్. కె. మజుమ్దార్, గవర్నరు వహోయ కార్యదర్శి, రాజభవన్, హైద్రాబాద్.

హృదయపూర్వక ఆహ్వానము
సకుటుంబ, బంధు, మిత్ర, పరివారంగా వచ్చి చూడండి

కెనరా బ్యాంక్ - ప్రత్యేక శాఖ

విజ్ఞానదాయకమైన ప్రచార భవనము

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము, 1963, హైద్రాబాద్.

ప్రదర్శన వివరాలు

"మొత్తాన్ని ఊహించు" పోటీ ప్రవేశం ఉచితం
ఇది ఒక తమాషా! ఇది అతిసులభము!!
ఏడు ఆకర్షణీయమైన బహుమతులు మీరూ ఒక బహుమతి పొందవచ్చును.

హెచ్చు తరగతికి చెందిన భారతదేశ కరెన్సీ నోట్లు
రూ. 10,000/-
రూ. 5,000/-
రూ. 1,000/-

మరియు నలుబదికి మించిన విదేశీ బాణెములు, కరెన్సీ నోట్లు, బ్యాంకు చెక్కులలో జరిగే ఫోర్జరీలు, మోసములను గుర్తించు విద్యుత్ యంత్రములు, చిల్లర బాణెములను యిచ్చు యంత్రములు, బ్యాంకులకు సంబంధించిన విషయములను తెలుపు కరపత్రములు ఇంకా యెన్నెన్నో.....ప్రదర్శింపబడును.

రిజిస్టర్డ్ ఆఫీసు: మంగుళూరు **కెనరా బ్యాంక్ లిమిటెడ్** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: బెంగుళూరు

స్థాపితం : 1906

మా బ్రాంచీలు:

హైద్రాబాద్
1. ఆబిడ్స్.
2. నిజాంషాహీరోడ్
3. పత్తర్‌గట్టి

సికింద్రాబాద్
1. మహాత్మాగాంధీ రోడ్
2. రాష్ట్రపతిరోడ్